ప్రజాశక్తి

గురువారం 23 అక్టోబర్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

లూలూ... గుప్పిట్లోకి..!

- సొమ్ము ప్రభుత్వానిది... సోకు ప్రైవేటు సంస్థది
- రూ.77 కోట్లతో మల్లవల్లి కోర్ ప్రాసెసింగ్ సెంటర్
- సాంకేతిక పరికరాలు, అతి పెద్ద గోడౌన్ సౌకర్యం
- ఏడాదికి చెల్లించే లీజు రూ.50 లక్షలే

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి: ప్రభుత్వాలు ప్రయివేటీకరణ మంత్రం జపించడం పరిపాటిగా మారింది. దీనిలో భాగంగానే అత్యంత విలువైన భూములు, ఇతర అస్తులను కారు చౌకగా ప్రయివేటు సంస్థలకు అప్పగించేస్తున్నాయి. తాజాగా కృష్ణాజిల్లా బాపులపాడు మండలం మల్లవల్లి మెగా ఫుడ్ పార్కులో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన కోర్ ప్రాసెసింగ్ సెంటర్ (సిపిసి)ని ప్రయివేటు సంస్థకు సుదీర్ఘకాలం లీజుకు అప్పగిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ (ఏపిఐఐసి) మల్లవల్లి మోడల్ ఇండస్ట్రియల్ పార్కులో 98 ఎకరాల్లో రెండు ఫుడ్ పార్కులు ఏర్పాటు చేసింది. 2017లో మెగా ఫుడ్ పార్కును 47 ఎకరాల్లో అభివృద్ధి చేయడానికి కేంద్రం రూ.100 కోట్లు నిధులు కేటాయించింది. మెగా ఫుడ్ పార్కులోని 7 ఎకరాల 48 సెంట్లలో రూ.77 కోట్లు వెచ్చించి కోర్ ప్రాసెసింగ్ సెంటర్‌ను నిర్మించింది. ఈ నిర్మాణంలో భాగంగానే 200 మిల్లీలీటర్ల ఫ్రూట్ జ్యూస్, మిల్క్ ప్యాకెట్లు గంటలకు 7,500 తయారు చేసుకునేందుకు సామర్థ్యంతో యంత్రాలను ఏర్పాటు చేశారు. మూడు వేల మెట్రిక్ టన్నుల కోల్ట్ స్టోరేజీ, ఆధునిక పద్ధతుల్లో పండ్లు మాగడానికి (మగ్గడానికి) 960 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల రైపినింగ్ చాంబర్‌లు, బాయిలర్లు, చిల్లర్లు, ఆర్‌వో ప్లాంట్, కూలింగ్ టవర్లు, ఎయిర్ కంప్రెసర్‌లు, ఉత్పత్తుల నాణ్యతను పరిశీలించడానికి లాబరెటరీ ఏర్పాటు చేశారు. మరో రూ.23 కోట్లతో రహదారులు, తాగడానికి, యూనిట్‌లో ఇతర వినియోగానికి (మిగతా 2లో)

కౌలు రైతుల సమస్యలపై ధర్నాలు

సంఘం ఎన్‌టిఆర్ జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా జెట్టి, గువ్వల

నూతన అధ్యక్ష, కార్యదర్శులు

విజయవాడ: రాష్ట్రంలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వచ్చే నెల 3వ తేదీ అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు తెలిపారు. ఎపి కౌలురైతు సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ సమావేశం చిరుమామిళ్ల హనుమంతరావు అధ్యక్షతన విజయవాడ శ్రీశ్రీభవన్లో బుధవారం జరిగింది. కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ కింద రు.20 వేలు ఇవ్వాలని, కౌలు కార్డు వచ్చిన ప్రతి కౌలు రైతుకు రెండు లక్షల రూపాయలు రుణం ఇవ్వాలని, ప్రతి కౌలు రైతుకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కట్టాలని సమావేశం తీర్మానించింది. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కౌలురైతులకు అన్యాయం చేస్తోందని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కౌలు చట్టాన్ని మారుస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చి 18 నెలలవుతున్నా చట్టాన్ని మార్చకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. కౌలు రైతులు వివిధ రూపాల్లో ఆందోళనలు చేసినప్పటికీ కౌలు చట్టంలో ఎటువంటి మార్పూ తీసుకురాలేదన్నారు. అనంతరంఎ ఎన్‌టిఆర్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా జెట్టి వెంకటేశ్వరావు, కార్యదర్శిగా గువ్వల సీతారామిరెడ్డి ఎన్నికయ్యారు.

మాట్లాడుతున్న ఎంపి శివనాథ్

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి

విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్

ప్రజాశక్తి-విజయవాడ

జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్ఐఆర్‌డి) భాగస్వామ్యంతో, జిల్లా యంత్రాంగం సహకారంతో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఎన్ఐఆర్‌డి, కేశినేని ఫౌండేషన్ అవగాహన ఒప్పందం (ఎంఓయు) అమలుపై జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనకు ఉపాధి కల్పన అత్యంత కీలకమన్నారు. జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్ఐఆర్డీ)తో కలిసి స్వయం సహాయక సంఘాలకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇస్తామని తెలిపారు. సీడ్ బ్యాంకు, గిరిజన దుస్తులు, ఆభరణాల రూపకల్పన, విస్తరాకులు, వర్మీ కంపోస్ట్ తయారీ మొదలైన వాటికి అవసరమైన యంత్రాలను అందిస్తామని చెప్పారు. ఎస్సీ ఎస్టీ జనాభా అధికంగా ఉన్న ఎ.కొండూరు, జక్కంపూడిల్లో కామన్ ఫెసిలిటీ సెంటర్ల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం సహకరించాలని కోరారు. ఎన్ఐఆర్‌డి డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్రకుమార్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం నూతనంగా రూరల్ ప్రాస్పరిటి అండ్ రూరల్ రెస్లియన్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ అనే ఆలోచనను సాకారం చేయడానికి కేసినేని ఫౌండేషన్‌తో కలిసి ఎస్‌హెచ్‌జిలకు శిక్షణ ఇస్తామన్నారు. స్వయం సహాయక బృందాలతో మైక్రో ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేయాలని, వీటికై క్లస్టర్లు ఉండాలని చెప్పారు. పెద్ద కంపెనీల నుంచి ఎస్‌హెచ్‌జిలకు ఆర్డర్లు ఇప్పించి అవి ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఎ.కొండూరు, జక్కంపూడిలలో కామన్ ఫెసిలిటీ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపడతామని చెప్పారు. ఎ.కొండూరు అభివృద్ధికి డిపిఆర్ రూపొందిస్తామన్నారు. ఆకాంక్షిత బ్లాకులకు ఉన్న 40 సూచీలలో 25 సూచీలలో సంతృప్తి స్థాయికి చేరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఆర్డీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ మహమ్మద్ ఖాన్, డిఆర్ఒ లక్ష్మీ నరసింహం, డిఆర్డిఏ పీడీ నాంచారరావు, డీఎంహెచ్వో సుహాసిని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో రైతుల్లో కలవరం

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో చోటుచేసుకున్న వాతావరణ మార్పులు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో మూడు రోజులుగా ఆకాశం మేఘావృతమై ఉంటోంది. వర్షాలు కురుస్తున్నాయి. మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో మరికొద్ది రోజుల్లో చేతికంది వచ్చే పంట భారీ వర్షాలు, గాలులకు నేలవాలిపోతుందని, దిగుబడులపై ప్రభావం చూపుతుందని రైతులు చెబుతున్నారు. మంగళవారం ఉదయం 8.30 గంటల నుంచి బుధవారం 8.30 గంటల వరకు కృష్ణాజిల్లాలో సగటున 8.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా గూడూరులో 21.4, అత్యల్పంగా తోట్లవల్లూరులో 1.2 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది. బాపులపాడు, గుడ్లవల్లేరు మండలాల్లో వర్షపాతం నమోదవ్వలేదు. బుధవార మధ్యాహ్నం 12 గంటల తర్వాత ముసురు పట్టింది. ఎడతెరిపి లేకుండా వర్షపు జల్లులు కురుస్తూనే ఉన్నాయి. అలాగే విజయవాడ నగరంతోపాటు కంచికచర్ల, నందిగామ, మైలవరం ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఎన్‌టిఆర్ జిల్లాలో 82.2 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. అత్యధికంగా గంపలగూడెం మండలంలో 13.6, అత్యల్పంగా వత్సవాయి మండలంలో 0.4 మిమీ వర్షం కురిసింది.

పత్తికి నష్టం

ముసురు ప్రభావంతో ఎన్టీఆర్ జిల్లాలో పత్తి పంటకు నష్టం వాటిల్లింది. జిల్లాలో ఈ ఏడాది లక్ష ఎకరాల్లో పత్తి పంట సాగుచేశారు. మొదటి దశ పత్తి కాపుకు వచ్చింది. ఈనెల మొదటి వారంలోనే పత్తి తీతలు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే అప్పటి నుండి అడపాదడపా వర్షం కురుస్తోంది. దీంతో మిగిలిన పత్తి వర్షానికి కారిపోయింది. తెల్లటి పత్తి మట్టి కొట్టుకు పోయింది. తీయాల్సిన పత్తి గుల్లగా మారింది. ఎకరాకు 2 క్వింటాళ్ల చొప్పున తీయాల్సిన పత్తి చేతికి రాకుండా పోతుందని, పగులుతున్న పత్తి కాయలు వర్షానికి తేమ ఆరక కుళ్లి పోయే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు.

చిరు వ్యాపారుల సమస్యలపై పోరాటాలు

యూనియన్ మహాసభలో సిఐటియు రాష్ట్ర నాయకులు బాబూరావు

మాట్లాడుతున్న బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ: చిరు వ్యాపారుల సమస్యలు పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు చిగురుపాటి బాబూరావు పిలుపునిచ్చారు. విజయవాడ హాకర్స్, తోపుడు బండ్ల యూనియన్ (సిఐటియు) తొమ్మిదో మహాసభ విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం జరిగింది. ముందుగా యూనియన్ జెండాను యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం.సీతారాములు ఆవిష్కరించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. మహాసభనుద్దేశించి బాబూరావు మాట్లాడుతూ కార్మిక సంఘాలు, వీధి వ్యాపారుల సంఘాలు సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తున్నాయన్నారు. దేశంలో మోడీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు అందరికీ పనులు కల్పిస్తామని చెబుతూనే మరొక వైపు ఉపాధి పేరుతో లక్షల ఎకరాలు కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తున్నాయని విమర్శించారు. రోడ్ల మీద వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారుల పొట్ట కొడ్తున్నాయన్నారు. సిఎం చంద్రబాబు బీసెంట్ రోడ్డు పర్యటనలో జిఎస్టీ గురించి మాట్లాడారు తప్ప వ్యాపారుల సమస్యలు తెలుసుకోలేదన్నారు. టిడిపి ప్రజాప్రతినిధులు దందాలకు పాల్పడుతూ కోట్లు గడిస్తున్నారని విమర్శించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ గతంలోను, ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు చిరు వ్యాపారస్తుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నారన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులు అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. జోన్లు, బ్యూటిఫికేషన్ పేరుతో చిరు వ్యాపారులను తొలగించే కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు కె దుర్గారావు, ఎంవి సుధాకర్ మాట్లాడుతూ (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

లూలూ... గుప్పిట్లోకి..!

అవసరమైన నీరు, రోడ్లు , డ్రైయిన్‌లు తదితర మౌలిక వసతులు కల్పించారు. ప్రభుత్వం కేటాయించిన రూ. 100 కోట్లతో పాటు ఇక్కడ ఎకరం భూమి విలువ రూ. కోటి పైగా ఉంటుంది. మొత్తం రూ. 107 కోట్ల 48 లక్షలు ప్రభుత్వం వ్యయంగా ఉంది. ఈ విలువ కలిగిన సిపిసిని పూర్తి స్థాయిలో ఫెయిర్ ఎక్స్‌పోర్టు (ఇండియా) ప్రయివేటు లిమిటెడ్ సంస్థ (లూలూ గ్రూప్ అనుబంధం) ఉపయోగించుకునేందుకు దీర్ఘకాలం లీజుపై నడపడానికి కేటాయిస్తూ 2025 అక్టోబర్ 14వ తేదీన జీవో ఎంఎస్ నంబర్ 201ను విడుదల చేసింది. ఈ సంస్థకు 66 సంవత్సరాలు లీజుకు కేటాయించింది. తర్వాత మరో 33 సంవత్సరాలు లీజు పొడిగించుకునే అవకాశం సంస్థకు కల్పించింది. రూ.50 లక్షలు చొప్పున ప్రతి ఐదు సంవత్సరాలకు ఐదు శాతం లీజు వ్యయం పెంచడానికి సంస్థతో ఒప్పందం చేసుకున్నట్లు జివోలో పేర్కొన్నారు. 107.40 కోట్లు పెట్టుబడిపై ప్రభుత్వం ప్రయివేటు సంస్ద నుంచి నామమాత్రంగా 0.46 శాతం లీజు వసూలు చేస్తోంది. ఈ నేపథ్యంలో కాంపిటేషన్ బిడ్‌లో ఎక్కువ సంస్థలు పోటీ పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉంటే లీజు ఆదాయం పెరిగి ఉండేదని చర్చ సాగుతోంది.

రైతుకెంత ప్రయోజనం ?

పునర్విభనకు పూర్వపు కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాల్లో పండించే మామిడి, సపోటా, బొప్పాయి, జామ, అరటి, టమోటా తదితర పండ్లు, పాల ఉత్పత్తులు ప్రాసెస్ చేయడానికి అవసరమైన సామర్థ్యంతో సిపిసిని ప్రభుత్వం నిర్మించింది. ఆయా జిల్లాల్లో పండ్ల తోటలు అధిక విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి. ఆయా ఉత్పత్తులకు మార్కెట్‌లో సరైన ధరలు లభించక తరచూ రైతాంగం నష్టపోతోంది. సిపిసి లీజుకు తీసుకున్న ప్రయివేటు సంస్థ ముడి పదార్థాలు(పండ్లు) సేకరించి రైతుల ఆదాయాన్ని పెంచుతుందని, ఈ ప్రాసెసింగ్ సెంటర్ సదుపాయాన్ని రైతులు ఉపయోగించుకోవడానికి ఉద్యాన, వ్యవసాయశాఖలు కృషి చేయాలని లీజు జివోలో పేర్కొన్నారు. దీనికి ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పిఓ)లతో చర్చించాలని సూచించింది. ప్రయివేటు సంస్థ నిర్వహించే సిపిసి సెంటర్ ఆచరణలో రైతులకు ఏమేరకు ప్రయోజనం చేకూర్చుతుందనేది వేచి చూడాల్సి ఉంది.

సిఐటియు జెండాను ఆవిష్కరిస్తున్న సీతారాములు

చిరు వ్యాపారుల సమస్యలపై పోరాటాలు

విజయవాడలో దాదాపు 25 వేల మంది చిరు వ్యాపారులు జీవనోపాధి పొందుతున్నారని, వారికి ప్రభుత్వం ఎటువంటి ఆర్థిక సహాయం అందజేయడం లేదని ఉన్నారు. చిరు వ్యాపారస్తులపై పోలీసులు, ప్రభుత్వ అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ కార్యదర్శి వై.సుబ్బారావు, ఉపాధ్యక్షులు ఎం.బాబురావు, నాయకులు ఎం.సోమేశ్వరావు, యూనియన్ నగర అధ్యక్షుడు కార్యదర్శులు బి.వెంకటేశ్వరరావు, సిహెచ్.మురళి, నాయకులు బి.లక్ష్మణరావు, మస్తాన్, స్రవంతి, సిహెచ్.ఉదయ్ కుమార్, హేమంత్ కుమార్, లక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి-ఉంగుటూరు: ఆంధ్రప్రదేశ్ నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్నెస్ (ఎన్‌పిసిబి) కార్యక్రమంలో భాగంగా ఆత్కూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం 6 నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో దృష్టి లోపాలను ముందుగానే గుర్తించే లక్ష్యంతో నిర్వహిస్తున్నామని ఆత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ టి జితేంద్ర కుమార్ అన్నారు. వీరవల్లి ఆరోగ్య కేంద్రం ఆప్తమాలజిస్ట్ కొండల రావుల ద్వారా మొత్తం 533 మంది విద్యార్థులకు పరీక్షలు జరిగాయి. వీరిలో 35 మంది విద్యార్థులకు కళ్ళజోడ్లు అవసరమని సిఫారసు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జితేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్ల వాడకాన్ని తగ్గించుకోవాలని, ఆకుకూరలు, ప్రొటీన్లు ఎక్కువగా తీసుకోవడం ద్వారా కంటి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి రాధికరాణి, హెల్త్ సూపర్ వైజర్ అంకూరు నాగమల్లేశ్వరరావు, ఏ.యన్.యం. కె.కష్ణ వేణి, ఆశా వర్కర్ ప్రమీల మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహారాజ శ్రీ IX వ అదనపు జిల్లా కోర్ట్, కృష్ణ, మచిలీపట్నం

I.A.No:417/2025 IN O.S.No:1/2021

Between:
గమిని ఉదయ భాస్కర్ ...పిటిషనర్ /వాది.
AND
గమిని వెంకట మురళి కృష్ణ మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్/ప్రతివాదులు.

టు
20, 23వ రెస్పాండెంట్లకు నోటీసు
20) తోటా వెంకట సుబ్బయ్య, S/o నాంచారయ్య, R/o D.NO:4-3-19-A, చిట్టి నగర్, విజయవాడ.
23) తోటా అన్నపూర్ణమ్మ, W/o వెంకట సుబ్బయ్య, R/o D.NO:4-3-19-A, చిట్టి నగర్, విజయవాడ.

పై నెంబరు పిటిషన్ లో 20వ మరియు 23వ రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసు అమలునిమిత్తం ది.29-10-2025 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనగలరు లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 29-10-2025.

Y.V.Siva Subrahmanyam,
Advocate,
Machilipatnam.
[1] 949 006 9999
[2] 924 799 9199

మహారాజ శ్రీ IX వ అదనపు జిల్లా కోర్ట్, కృష్ణ, మచిలీపట్నం

I.A.No:418/2025 IN O.S.No:1/2021

Between:
గమిని ఉదయ భాస్కర్ ...పిటిషనర్ /వాది.
AND
గమిని వెంకట మురళి కృష్ణ మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్/ప్రతివాదులు.

టు
20, 23వ రెస్పాండెంట్లకు నోటీసు
20) తోటా వెంకట సుబ్బయ్య, S/o నాంచారయ్య, R/o D.NO:4-3-19-A, చిట్టి నగర్, విజయవాడ.
23) తోటా అన్నపూర్ణమ్మ, W/o వెంకట సుబ్బయ్య, R/o D.NO:4-3-19-A, చిట్టి నగర్, విజయవాడ.

పై నెంబరు పిటిషన్ లో 20వ మరియు 23వ రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసు అమలునిమిత్తం ది.29-10-2025 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనగలరు లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 29-10-2025.

Y.V.Siva Subrahmanyam,
Advocate,
Machilipatnam.
[1] 949 006 9999
[2] 924 799 9199

మహారాజ శ్రీ IX వ అదనపు జిల్లా కోర్ట్, కృష్ణ, మచిలీపట్నం

I.A.No:419/2025 IN O.S.No:1/2021

Between:
గమిని ఉదయ భాస్కర్ ...పిటిషనర్ /వాది.
AND
గమిని వెంకట మురళి కృష్ణ మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్/ప్రతివాదులు.

టు,
20, 23వ రెస్పాండెంట్లకు నోటీసు
20) తోటా వెంకట సుబ్బయ్య, S/o నాంచారయ్య, R/o D.NO:4-3-19-A, చిట్టి నగర్, విజయవాడ.
23) తోటా అన్నపూర్ణమ్మ, W/o వెంకట సుబ్బయ్య, R/o D.NO:4-3-19-A, చిట్టి నగర్, విజయవాడ.

పై నెంబరు పిటిషన్ లో 20వ మరియు 23వ రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసు అమలునిమిత్తం ది.29-10-2025 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనగలరు లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 29-10-2025.

Y.V.Siva Subrahmanyam,
Advocate,
Machilipatnam.
[1] 949 006 9999
[2] 924 799 9199

మహారాజ శ్రీ IX వ అదనపు జిల్లా కోర్ట్, కృష్ణ, మచిలీపట్నం

I.A.No:416/2025 IN O.S.No:1/2021

Between:
గమిని ఉదయ భాస్కర్ ...పిటిషనర్ /వాది.
AND
గమిని వెంకట మురళి కృష్ణ మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్/ప్రతివాదులు.

టు
20, 23వ రెస్పాండెంట్లకు నోటీసు
20) తోటా వెంకట సుబ్బయ్య, S/o నాంచారయ్య, R/o D.NO:4-3-19-A, చిట్టి నగర్, విజయవాడ.
23) తోటా అన్నపూర్ణమ్మ, W/o వెంకట సుబ్బయ్య, R/o D.NO:4-3-19-A, చిట్టి నగర్, విజయవాడ.

పై నెంబరు పిటిషన్ లో 20వ మరియు 23వ రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసు అమలునిమిత్తం ది.29-10-2025 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనగలరు లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 29-10-2025.

Y.V.Siva Subrahmanyam,
Advocate,
Machilipatnam.
[1] 949 006 9999
[2] 924 799 9199

మహారాజ శ్రీ IX వ అదనపు జిల్లా కోర్ట్, కృష్ణ, మచిలీపట్నం

I.A.No:413/2025 IN O.S.No:1/2021

Between:
గమిని ఉదయ భాస్కర్ ...పిటిషనర్ /వాది.
AND
గమిని వెంకట మురళి కృష్ణ మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్/ప్రతివాదులు.

టు
20, 23, 42 to 45వ వ రెస్పాండెంట్లకు నోటీసు
20) తోటా వెంకట సుబ్బయ్య, S/o నాంచారయ్య, R/o D.NO:4-3-19-A, చిట్టి నగర్, విజయవాడ.
23) తోటా అన్నపూర్ణమ్మ, W/o వెంకట సుబ్బయ్య, R/o D.NO:4-3-19-A, చిట్టి నగర్, విజయవాడ.
42) ప్రశాంతి చాట్ల, D/o దేవా సహాయం, బెతేల్ బాప్టిస్ట్ గోస్పెల్ ఫెలోషిప్, నిడుమోలు, మొవ్వ మండలం.
43) సౌమ్యవతి చాట్ల, D/o దేవా సహాయం, బెతేల్ బాప్టిస్ట్ గౌస్పెల్ ఫెలోషిప్, నిడుమోలు, మొవ్వ మండలం.
44) హెప్సిబ చాట్ల, D/o దేవా సహాయం, W/o డేవిడ్, బెతేల్ బాప్టిస్ట్ గౌస్పెల్ ఫెలోషిప్, నిడుమోలు, మొవ్వ మండలం.
45) బ్యూలాహ్ చాట్ల, D/o దేవా సహాయం, బెతేల్ బాప్టిస్ట్ గౌస్పెల్ ఫెలోషిప్, నిడుమోలు, మొవ్వ మండలం.

పై నెంబరు పిటిషన్ లో 20వ, 23వ, 42 to 45వ రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసు అమలునిమిత్తం ది.29-10-2025 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనగలరు లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 29-10-2025.

Y.V.Siva Subrahmanyam,
Advocate,
Machilipatnam.
[1] 949 006 9999
[2] 924 799 9199

మహారాజ శ్రీ IX వ అదనపు జిల్లా కోర్ట్, కృష్ణ, మచిలీపట్నం

I.A.No:414/2025 IN O.S.No:1/2021

Between:
గమిని ఉదయ భాస్కర్ ...పిటిషనర్ /వాది.
AND
గమిని వెంకట మురళి కృష్ణ మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్/ప్రతివాదులు.

టు
20, 23, 42 to 45వ వ రెస్పాండెంట్లకు నోటీసు :
20) తోటా వెంకట సుబ్బయ్య, S/o నాంచారయ్య, R/o D.NO:4-3-19-A, చిట్టి నగర్, విజయవాడ.
23) తోటా అన్నపూర్ణమ్మ, W/o వెంకట సుబ్బయ్య, R/o D.NO:4-3-19-A, చిట్టి నగర్, విజయవాడ.
42) ప్రశాంతి చాట్ల, D/o దేవా సహాయం, బెతేల్ బాప్టిస్ట్ గోస్పెల్ ఫెలోషిప్, నిడుమోలు, మొవ్వ మండలం.
43) సౌమ్యవతి చాట్ల, D/o దేవా సహాయం, బెతేల్ బాప్టిస్ట్ గౌస్పెల్ ఫెలోషిప్, నిడుమోలు, మొవ్వ మండలం.
44) హెప్సిబ చాట్ల, D/o దేవా సహాయం, W/o డేవిడ్, బెతేల్ బాప్టిస్ట్ గౌస్పెల్ ఫెలోషిప్, నిడుమోలు, మొవ్వ మండలం.
45) బ్యూలాహ్ చాట్ల, D/o దేవా సహాయం, బెతేల్ బాప్టిస్ట్ గౌస్పెల్ ఫెలోషిప్, నిడుమోలు, మొవ్వ మండలం.

పై నెంబరు పిటిషన్ లో 20వ, 23వ, 42 to 45వ రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసు అమలునిమిత్తం ది.29-10-2025 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనగలరు లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 29-10-2025.

Y.V.Siva Subrahmanyam,
Advocate,
Machilipatnam.
[1] 949 006 9999
[2] 924 799 9199

మహారాజ శ్రీ IX వ అదనపు జిల్లా కోర్ట్, కృష్ణ, మచిలీపట్నం

I.A.No:415/2025 IN O.S.No:1/2021

Between:
గమిని ఉదయ భాస్కర్ ...పిటిషనర్ /వాది.
AND
గమిని వెంకట మురళి కృష్ణ మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్/ప్రతివాదులు.

టు
20, 23, 42 to 45వ వ రెస్పాండెంట్లకు నోటీసు :
20) తోటా వెంకట సుబ్బయ్య, S/o నాంచారయ్య, R/o D.NO:4-3-19-A, చిట్టి నగర్, విజయవాడ.
23) తోటా అన్నపూర్ణమ్మ, W/o వెంకట సుబ్బయ్య, R/o D.NO:4-3-19-A, చిట్టి నగర్, విజయవాడ.
42) ప్రశాంతి చాట్ల, D/o దేవా సహాయం, బెతేల్ బాప్టిస్ట్ గోస్పెల్ ఫెలోషిప్, నిడుమోలు, మొవ్వ మండలం.
43) సౌమ్యవతి చాట్ల, D/o దేవా సహాయం, బెతేల్ బాప్టిస్ట్ గౌస్పెల్ ఫెలోషిప్, నిడుమోలు, మొవ్వ మండలం.
44) హెప్సిబ చాట్ల, D/o దేవా సహాయం, W/o డేవిడ్, బెతేల్ బాప్టిస్ట్ గౌస్పెల్ ఫెలోషిప్, నిడుమోలు, మొవ్వ మండలం.
45) బ్యూలాహ్ చాట్ల, D/o దేవా సహాయం, బెతేల్ బాప్టిస్ట్ గౌస్పెల్ ఫెలోషిప్, నిడుమోలు, మొవ్వ మండలం.

పై నెంబరు పిటిషన్ లో 20వ, 23వ, 42 to 45వ రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసు అమలునిమిత్తం ది.29-10-2025 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనగలరు లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 29-10-2025.

Y.V.Siva Subrahmanyam,
Advocate,
Machilipatnam.
[1] 949 006 9999
[2] 924 799 9199

మహారాజ శ్రీ IX వ అదనపు జిల్లా కోర్ట్, కృష్ణ, మచిలీపట్నం

I.A.No:412/2025 IN O.S.No:1/2021

Between:
గమిని ఉదయ భాస్కర్ ...పిటిషనర్ /వాది
AND
గమిని వెంకట మురళి కృష్ణ మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్/ప్రతివాదులు.

టు
20, 23వ రెస్పాండెంట్ల కు నోటీసు
20) తోటా వెంకట సుబ్బయ్య, S/o నాంచారయ్య, R/o D.NO:4-3-19-A, చిట్టి నగర్, విజయవాడ.
23) తోటా అన్నపూర్ణమ్మ, W/o వెంకట సుబ్బయ్య, R/o D.NO:4-3-19-A, చిట్టి నగర్, విజయవాడ.

పై నెంబరు పిటిషన్ లో 20వ మరియు 23వ రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసు అమలునిమిత్తం ది.29-10-2025 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనగలరు లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 29-10-2025.

Y.V.Siva Subrahmanyam,
Advocate,
Machilipatnam.
[1] 949 006 9999
[2] 924 799 9199

మహారాజ శ్రీ IX వ అదనపు జిల్లా కోర్ట్, కృష్ణ, మచిలీపట్నం

I.A.No:411/2025 IN O.S.No:1/2021

Between:
గమిని ఉదయ భాస్కర్ ...పిటిషనర్ /వాది
AND
గమిని వెంకట మురళి కృష్ణ మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్/ప్రతివాదులు.

టు,
20, 23వ రెస్పాండెంట్ల కు నోటీసు
20) తోటా వెంకట సుబ్బయ్య, S/o నాంచారయ్య, R/o D.NO:4-3-19-A, చిట్టి నగర్, విజయవాడ.
23) తోటా అన్నపూర్ణమ్మ, W/o వెంకట సుబ్బయ్య, R/o D.NO:4-3-19-A, చిట్టి నగర్, విజయవాడ.

పై నెంబరు పిటిషన్ లో 20వ మరియు 23వ రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసు అమలునిమిత్తం ది.29-10-2025 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనగలరు లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 29-10-2025.

Y.V.Siva Subrahmanyam,
Advocate,
Machilipatnam.
[1] 949 006 9999
[2] 924 799 9199

నిందితుడిని కఠినంగా శిక్షించాలి : ఐద్వా

ప్రజాశక్తి-ఉయ్యూరు : బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితుడుని కఠినంగా శిక్షించాలని జిల్లా ఐద్వా సహాయ కార్యదర్శి బి కీర్తి అన్నారు. ఉయ్యూరు పట్టణంలో జరిగిన ఘటనపై మహిళా సంఘ సభ్యులు బాధితురాలిని పరామర్శించారు. బుధవారం అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితుడును ఫోక్సో చట్టం అమలు చేసి కఠినంగా శిక్షించాలని ఐద్వా డిమాండ్ చేస్తూ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ రామారావుకు అర్జీ సమర్పించారు. మహిళా సంఘం సభ్యులు నజీమా పావని శ్రీవల్లి అనూష భూమిక పాల్గొన్నారు.

రోడ్లపై వేడుకలు నిషేధం : డిఎస్పి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : రహదారులపై వేడుకలు నిర్వహిస్తూ ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగిస్తే ఉపేక్షించేది లేదని బందరు డి.ఎస్.పి సిహెచ్ రాజా పేర్కొన్నారు. బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ సంతోష కార్యక్రమాలు, వేడుకలు, ప్రత్యేక కార్యక్రమాలు, పుట్టిన రోజులు సందర్భం ఏదైనా రహదారులపై వేడుకల పేరుతో కేక్ కటింగ్లు చేస్తూ సంబరాలు జరుపుకుంటూ ప్రజా జీవనానికి ఆటంకం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎవరైనా రహదారులపై కేక్ కటింగ్లు, ఇతర కార్యక్రమాలు చేస్తూ వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ, ప్రజా రవాణాకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై పబ్లిక్ న్యూసెన్స్ యాక్ట్ ప్రకారం కేసును నమోదు చేస్తామన్నారు. రోడ్లపై వేడుకలు చేసుకోవడానికి ఎటువంటి అనుమతులు లేవని, ఎవరైనా పోలీస్ వారి ఆదేశాలను నిర్లక్ష్యం చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పలువురికి ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు బుధవారం నియోజకవర్గంలో పలువురిని పరామర్శిం చారు. వీరపనేని గూడెంలో అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి సీనియర్ నాయకులు ఉయ్యూరి శ్రీరామిరెడ్డిని పరామర్శించారు. అలాగే బాపులపాడు మండలంలో మల్లవల్లిలో యనమదల వెంకయ్యరావును, కొత్తపల్లిలో షేక్ బషీర్ కుటుంబాన్ని, అంపాపురంలో గోగినేని శివరామకష్ణ కుటుంబాన్ని పరామర్శించారు. ఉంగుటూరు మండలం పెద్ద ఆవుటపల్లి లో కలపాల కిరణ్ తదితర కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం షాపుల్లో తనిఖీ

ప్రజాశక్తి-పామర్రు : మద్యం అమ్మకాల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా చూడాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. పామర్రు పట్టణంలోని పలు వైన్ షాపులలో బుధవారం ఆయన తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాణ్యమైన మద్యంను క్యూఆర్ కోడ్ ద్వారా పరిశీలించి అమ్మకాలు చేయాలన్నారు.గ్రామాల్లోని ప్రజల నుండి సంతకాలు సేకరించే వైసిపి శ్రేణుల చర్యల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కోటి సంతకాల సేకరణ పేరుతో ప్రజల నుండి సంతకాలు, వేలిముద్రలు సేకరించి వైసిపి నాయకులు వాటిని ఆధునిక టెక్నాలజీ సహాయంతో దుర్వినియోగం చేస్తారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్,జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్,పట్టణ టిడిపి అధ్యక్షుడు పరసా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నేటి నుండి పాఠశాలల్లో ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - గుడివాడ : ఈ నెల 23 నుండి 30వ తేది వరకు రూరల్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బయోమెట్రిక్ స్పెషల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో బివై విష్ణుప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 నుండి, ఈ నెల 30వ తేది వరకు షెడ్యూలు ప్రకారము మండలంలోని అన్ని స్కూల్స్, ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు మండలంలో 5 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లల ఆధార్ బయోమెట్రిక్ నవీకరణ కోసం ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మండలంలో 1,176 మంది విద్యార్థులు తమ బయోమెట్రిక్ నవీకరణ చేయించుకోవడం లేదని గుర్తించినట్లు, ఈ నేపథ్యంలో 23 అక్టోబర్ నుండి 30 అక్టోబర్ వరకు వివిధ పాఠశాలలు మరియు కళాశాలలలో ఉచిత ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవలు పూర్తిగా ఉచితంగా అందిస్తామని, పాఠశాల ప్రవేశాలు, ప్రవేశ పరీక్షలు, స్కాలర్షిప్లు ప్రయోజన హక్కుల కోసం ఆధార్ డేటా నవీకరణ అత్యవసరమని అధికారులు వివరించారు. ప్రత్యేకంగా 5 మరియు 15 సంవత్సరాల వయస్సు వచ్చిన పిల్లలు తప్పకుండా ఈ నవీకరణ చేయించుకోవాలని కోరారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DIST JUDGE AT VISAKHAPATNAM
A.R.B.O. P 04 /2025

Between:
Addanki Sateesh Kumar
S/o A. prabakar Rao, Hindu, aged about: 43 years, R/o Door number: Villa No:DL-41, panorama Hills, Sriram properties, law college road, Yendada, Visakhapatnam-45, AADHAR:812798459666, Cell :8143581435 . . . petitioner
And:
1.M/s ESSEM ECOFRI PVT LTD, Rep by its, and another ...Respondents

NOTICE

R-1: M/s ESSEM ECOFRI PVT LTD, a company incorporated under the companies act, 2013, With the registered office at Door number: 74-8/1/1/1 Plot number: 31, 2nd Cross Road, JD Nagar, Patamata Vijayawada-520007, R/o, Abilash Marupilla, S/o M Srinvasa rao, aged about; 35 years Plot number: A-85, Door number: 1, Road number:11, film Nagar, Sree Vara Sidhi Nivas, Shaikpeta, Hyderabad, AADHAR number 735122789068, Cell number: 9100101011
R-2: Rambhala Bhaskar Kiran, S/o Narayana Murthy, Aged about: 29 years, Door number: Door number: 4/11A, Chinna Veedhi chivara, Vinaykuni gudi, Vadda, Mummidivaram, East Godavari Dist 533222, Cell number: 9294979999

The above named petitioner filed the above said petition against the Respondents to Ex-party interim injunction against the R-1 AND R-2 is making hectic efforts to sell away the car no:AP 40 BD 0222, AUDI Q7 55 TFSI Q TECH which is against the terms and conditions of the agreement dated on 15th March 2024 is not entitle to sell way the said car without resorting to Arbitration proceedings however petitioner is intending to go for Arbitration proceeding but in the mean while R1and R2 to be restraining from alienating the said Car to third parties and for other reliefs and the matter coming for your appearance and stated posted to day **18-11-2025. By 10-30 A.M** either personally or through advocate before the above said Honorable court failing which the Honorable court is decided under the court of law.

P.R.VARMA, Advocate,
Visakhapatnam. Cell 9581216957

ప్రకటన
IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT GUDIVADA
S.O.P.No. 4/ 2025

Between:
1. Ganugula Raghu Babu
2. Patnam Tulasamma
3. Pedagadi Lakshmi
4. Potharaju Rajeswari Devi
5. Ganugula Uma Venkata Lakshmi Narayanamma
6. Ganugula Bharath Raj
7. Gopinambala Nandini Sruthi
8. Ganugula Lakshmi Bhavani
9. Ganugula Venkatesh
10. Ganugula Rajasekhar
11. Ganugula V.V. Revathi Lakshmi
12. Ganugula Durga Sreya
13. Ganugula Sai Eswar

.... PETITIONERS

And

The Branch Manager, State Bank of India, Bazaar Branch, Gudivada

..... RESPONDENT

పై నెంబరు గల దావాలో గానుగుల రఘుబాబు మరియు వగైరాలు చేత S.C.O.P.No. 4/ 2025 దిగా దాఖలా చేయబడినది. శ్రీ కోర్టువారు ఉత్తర్వులను అనుసరించి పై వారలు మాత్రమే గానుగుల వెంకట కిషోర్ బాబు గారికి వారసులు అయివున్నారని డిక్లేర్ చేయుటకు గాను పై నెంబరు గల దావా ది. 31-10-2025న వాయిదా అయివున్నది. కాబట్టి సదరు వ్యక్తికి మేము మాత్రమే అనగా (పిటీషనర్స్ 1 టు 13 వారలు) అయివునానరు. ఎవరికైనా ఎట్టి అభ్యంతరాలు వున్న యెడల పై తేదీన మీరు స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ మీ ఆక్షేపణలు శ్రీ కోర్టువారి యెదుట హాజరై తెలియజేసుకోవలసినదిగా తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : ది.31-10-2025
గుడివాడ.
ది.23-10-2025

Rajulapati Anka Naresh,
Advocate, Gudivada.
Ph : 9494764537

పేరు మార్పు / సవరణ

నేను అక్కల శ్యామ్‌కుమార్, S/o అక్కల వెంకటేశ్వరరావు, నివాసం : డోర్ నెం. 12-13-4, అబ్దుల్‌ఖాదర్ వీధి, ఇస్లాంపేట, విజయవాడ.

ప్రస్తుతం నా యొక్క ఆధార్‌లో నా పేరు అక్కల శ్యామ్‌కుమార్ అని నమోదు కాబడినది. ఇప్పుడు కులాంతర వివాహం తర్వాత నా పేరు **షేక్ అబ్దుల్లా S/o అక్కల వెంకటేశ్వరరావు** (Shaik Abdullah, S/o Akkala Venkateswara Rao) గా మార్పు చేయుట జరుగుతుంది. నేటి నుండి నా పేరు **షేక్ అబ్దుల్లా** గా పిలవబడును. ఆధార్‌లో పేరు మార్పు కొరకు.

పేరు మార్పు / సవరణ

నేను సుధార్మం మూర్తి అనంత్, S/o షేక్ మస్తాన్, నివాసం : డోర్ నెం. 9-43-13/1, అప్పలస్వామి వీధి, మహంతిపురం, విజయవాడ.

ప్రస్తుతం నా యొక్క ఆధార్‌కార్డులో నా పేరు సుధార్మం మూర్తి అనంత్ అని తప్పుగా నమోదు కాబడినది. ఇప్పుడు నా పేరు మార్పు / సవరణ చేయగా, **షేక్ ఖాజా S/o షేక్ మస్తాన్ (Shaik Khaja S/o Shaik Mastan)**గా మార్పు చేయుట జరుగుతుంది. నేటి నుండి నా పేరు **షేక్ ఖాజా** గా పిలువబడును. ఆధార్‌లో మార్పు కొరకు

పేరు మార్పు / సవరణ

నేను సయ్యద్ షహీన, నివాసం : డోర్ నెం.42-72-4, మజీద్ స్ట్రీట్, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ అర్బన్, ఎన్‌టిఆర్ జిల్లా. ప్రస్తుతం నా ఆధార్ కార్డులో పేరు సయ్యద్ షహీన గా నమోదు కాబడినది. ఇప్పుడు నా యొక్క పేరు సవరణ చేయగా **కోట ధనలక్ష్మి భర్త : సయ్యద్ మస్తాన్ వలి (KOTA DHANA LAKSHMI W/O SAYYED MASTAN VALI)** గా మార్పు చేయుట జరుగుతుంది. కావున నేటి నుండి నా యొక్క పేరు **కోట ధనలక్ష్మి** గా పిలవబడును. ఆధార్ కార్డులో మార్పు కొరకు మరియు పాస్‌పోర్టు కొరకు.

పేరు మార్పు / సవరణ

నేను శీరం చిన్నమ్మడు, W/o శీరం ఆదినారాయణ, నివాసం: డోర్ నెం. 6-13/1-25, గూడెల పాపయ్య వీధి, వాటర్ ట్యాంక్ దగ్గర, గొల్లపాలెం గట్టు, కొత్తపేట, విజయవాడ.

ప్రస్తుతం నా ఆధార్‌లో నా పేరు శీరం చిన్నమ్మడు అని తప్పుగా నమోదు కాబడినది. ఇప్పుడు పేరు సవరణ చేయగా **శ్రీరాము చిన్నమ్మడు W/o శ్రీరాము ఆదినారాయణ (SRIRAMU CHINAMMADU, W/o. SRIRAMU ADINARAYANA)** గా మార్పు చేయుట జరుగుతుంది. నేటి నుండి నా పేరు **శ్రీరాము చిన్నమ్మడు**గా పిలవబడును. ఆధార్‌లో మార్పు కొరకు.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL CUM V ADDITIONAL DISTRICT JUDGE AT: VIJAYAWADA
M.V.O.P.No. 32 of 2024

Between:
Varipalli Siva Sankar ...Petitioner
And
1.Baligarla Venkateswarlu 2.Bandaru Abhishek, 3.Kurava Maddanna
4. The APSRTC, Rep. by its Vice Chairman & MD, Vijayawada ....Respondents.

To,
Respondent No: 1
Baligarla Venkateswarlu, s/o.Kotaiah, Hindu, aged about 22 years, Driver of crime vehicle Auto bearing No.AP 16 39TA 3942, resident of D.No.13, Vage Madugu Village, Konaka Metla Mandal, Prakasam District.
Respondent No: 2
Bandaru Abhishek, s/o.Srinivas, Hindu, aged about 40 years, owner of crime vehicle Auto bearing No.AP 16 39TA 3942, resident of D.No.21 -10/3-108, Srinagar Colony, 3 rd Line, Madhura Nagar, Vijayawada, NTR District.

Please take notice that the above Petition had filed by petitioner to get compensation amount from the above Respondents. Respondents No. 1 and 2 avoid the notice not attend before this Hon'ble court. Hence this Hon'ble court ordered notice to you and posted the above matter to 07-11-2025 for your appearance. So you are hereby requested to appear before the above Hon'ble court on **07-11-2025** at **10.30** A.M., in person or through your advocate , failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble Court)

PULI SRINIVASA RAO,
PULI SOBHA RANI,
Advocates for Petitioner,
Vijayawada.
Cell: 95535 27999

మహారాజ శ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గుడివాడ
ఐ.ఎ. నెం. **363/2025** ఇన్ ఓ.యస్.నెం. **31/2021**

బిట్వీన్ :
సరిపల్లి జయలక్ష్మి W/o బాలాజీ రెడ్డి,
హిందువు, వయసు 50 సం, గృహిణి, హైదరాబాద్
... పిటిషనర్/వాది

అండ్

1. మోరా కోటిరెడ్డి S/o లేట్ నరసారెడ్డి, హిందువు, వయస్సు 67 సంll, వ్యవసాయం, డోర్ నెం. 26/131 గాజులవారి వీధి, పామర్రు, కృష్ణాజిల్లా
మరియు 2 ఇతరులు .... రెస్పాండెంట్స్ / డిఫెండెంట్స్

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్ నెం.1కి నోటీసును పేపరు పబ్లికేషన్ ద్వారా సర్వ్ చేయించుటకు శ్రీ కోర్టువారు పైనెంబరు పిటీషన్‌ను ది. 06-11-2025 తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు తేదీన ఉదయం 10-30 గం.లకు 1వ రెస్పాండెంట్ స్వయంగా గానీ, లేదా అడ్వకేటుగారి ద్వారా గానీ పై తేదీన పై కోర్టులో హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరుగల పిటీషన్ 1వ రెస్పాండెంట్ పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

గుడివాడ
ది.20-10-2025

కె.వి.రామకృష్ణారెడ్డి,
అడ్వకేట్, గుడివాడ.
సెల్ : **9490881180**

మహారాజశ్రీ విజయవాడ 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు లో
ఇ.పి నెం:204/2025,
ఇన్ ఓ.యస్ నెం:668/2022

బిట్వీన్:-
పొట్లూరి వెంకట సుబ్రమణేశ్వరరావు.
......డిక్రీ హెూల్డర్
మరియు
తాడికొండ లక్ష్మీ మరియు ఇతరులు.
.....జడ్జిమెంట్ డెటార్స్

టు,
జడ్జిమెంట్ డెటార్ నెం: 2, : తాడికొండ తానూషా, తండ్రి లేటు తాడికొండ హరి, ప్రవేటు యంప్లాయి.
జడ్జిమెంట్ డెటార్ నెం: 3, : తాడికొండ కిర్నమయి తండ్రి లేటు తాడికొండ హరి, ప్రవేటు యంప్లాయి.
పై ఇద్దరి అడ్రసు : డోర్ నెం: 3-183, నేతాజీవీధి, పోరంకి, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా - 521137 .

పై నెంబరు ఇ.పి ని జడ్జిమెంట్ డెటార్స్ 1 టు 4 వార్లపై దాఖలు చేయగా జడ్జిమెంట్ డెటార్స్ నెం:2 మరియు 3 వార్లకు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీ చేగలందులకు పై కోర్టు వారు ది. 06-11-2025న తేదికి వాయిదా వేసియున్నారు. కావున ది.06-11-2025వ తేదిన ఉదయం గంll10:30నిllలకు మీరు గాని, మీ తరుపున లాయరు గాని పై కోర్టు వారి ఎదుట హాజరైతగిన ఆక్షేపణలు తెలువు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమున పై నెంబరు ఇ.పి లో విచారించగలరని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వులప్రకారం)
వాయిదా తేది: 06-11-2025
ఇట్లు:-
రాయపాటి వెంకట లక్ష్మీ నరసింహారావు
డిక్రీహెూల్డార్ తరుపున న్యాయవాది,
శ్రీశారదా టవర్స్, శేషాద్రిశాస్త్రి వీధి, గవర్నరుపేట, విజయవాడ-2, సెల్ నెం:9848608799
విజయవాడ,
తేది:20-10-2025

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

కృష్ణాజిల్లా, పామర్రు మండలం, పామర్రు శివారు చాట్లవానిపురం, డోర్ నెం. 6-147, నివాసితులైన కొక్కిలిగడ్డ చంటి, తండ్రి : కొక్కిలిగడ్డ జయపాల్‌కు చెందిన ఇంటి దఖలు ఒరిజినల్ దస్తావేజు 1 పుస్తకం, దస్తావేజు నెం. 1895/2018 పోయినది. ది. 09-10-2025వ తేదీ ఒరిజినల్ దస్తావేజును జిరాక్స్ అవసరమై చాట్లవాని పురం నుండి సెంటర్‌కు ఆటోలో వస్తుండగా కవరు జారిపోయినది. ఎంత వెదికిననూ కనిపించలేదు. దస్తావేజుల కవరు దొరికిన వారు పామర్రు పోలీస్‌స్టేషన్‌లో గానీ, ఈ క్రింది అడ్రస్‌కు గానీ తెలియజేయగలరు.

ఇట్లు
కొక్కిలిగడ్డ చంటి, తండ్రి : జయపాల్,
చాట్లవానిపురం, పామర్రు.
సెల్ నెం : 8179777537

పేరు మార్పు / సవరణ

నేను ఇక్కుర్తి హేమంతి, నివాసం : బ్లాక్ నెం. 150 టిఎఫ్ నెం.7, జె.ఎన్.ఎన్.యు.ఎం. కాలనీ, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ అర్బన్, ఎన్‌టిఆర్ జిల్లా. ప్రస్తుతం నా యొక్క పేరు ఆధార్‌కార్డు నందు ఇక్కుర్తి హేమంతిగా నమోదు కాబడినది. ఇప్పుడు నా యొక్క పేరు సవరణ చేయగా **కాల్వ హేమంతి W/o కాల్వ నాగ ఆంజనేయులు (KALVA HEMANTHHII W/O KALVA NAGA ANJANEYULU)** గా మార్పు చేయుట జరుగుతుంది. కావున నేటి నుండి నా యొక్క పేరు కాల్వ హేమంతిగా పిలవబడును. ఆధార్‌లో మార్పు కొరకు.

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.108/2020

పోలంరెడ్డి వెంకటేశ్వర్లు ..వాది
వర్సెస్
పంచాగ్నుల మాధవి హిమబిందు ...ప్రతివాది

టు.
పంచాగ్నుల మాధవి హిమబిందు
D/o సుబ్రహ్మణ్యం, దేవినగర్ 6వ లైను
విజయవాడ, కృష్ణాజిల్లా.

దావా సమను

పై నంబరు వాది పరిహారం కోరి మీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావా సమన్లు జారీ నిమిత్తం తేదీ: 4.11.2025 న కు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం 10.30 ని.లకు మీరు కానీ మీ తరపు లాయర్ గారి ద్వారా గాని పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడునని తెలుసుకొనవలయును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: **04-11-2025** ఇట్లు
యం.సుబ్బారెడ్డి
వాది తరపు అడ్వకేట్
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్:9347728417

కొండ చుట్టూ డ్రైన్ నిర్మాణానికి చర్యలు : ఎమ్మెల్యే గద్దె

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తూర్పు నియోజకవర్గ పరిధిలోని కొండ చుట్టూ ప్రత్యేకంగా డ్రెయిన్ నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.

బుధవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 6వ డివిజన్, బ్రహ్మానందరెడ్డి నగర్‌లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. డివిజన్‌లో నిరుపేద కుటుంబాలకు చెందిన ముగ్గురికి జీవనోపాధి నిమిత్తం రూ.45 వేలు విలువ చేసే మూడు తోపుడు బండ్లను తన సొంత నిధులతో కొనుగోలు చేసి కర్రి సూరీడు, పాల్వంచ నారాయణమ్మ, కోరాడ చంద్రలకు ఉచితంగా అందచేశారు. అనంతరం గులామెయిద్దీన్ నగర్‌లో రూ.17 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన ముత్యాలమ్మ గుడి దగ్గర చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ వర్షాలు వచ్చినప్పుడు కొండలపై నుంచి నీరు ఒక్కసారి సమీపంలోని రోడ్లపైకి వస్తుందని, కొండ చుట్టూ డ్రైయిన్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించిందని తెలిపారు. డిపిఆర్ తయారైన వెంటనే టెండర్లు పిలుస్తారని చెప్పారు. ఎంపీ కేశినేని శివనాథ్ తన ఎంపీ నిధులతో కొండలపై రెయిలింగ్ ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నే నారాయణ ప్రసాద్, పల్లి దుర్గాప్రసాద్, పునుగుపాటి మోహనరావు, అమిరినేని కరుణ, సప్ప శ్రీనివాస్, వడ్డేపల్లి కేశవ్, ఉన్నం దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి ఇంజినీరింగ్ పనులపై సమీక్ష

ప్రజాశక్తి- విజయవాడ సిటీ :దేవస్థానం ఇంజినీరింగ్ పనులపై ఈవో ఛాంబర్లో ఆలయ చైర్మన్, ఈవో ఆధ్వర్యంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. యాత్రికుల సౌకర్యార్థం అన్ని ప్రధాన పనులు త్వరగా పూర్తి కావాలని, భవాని దీక్షలు సమయానికి ఏ మేరకు అందుబాటులో ఉంటాయో ఇంజినీరింగ్ అధికారులు చెప్పాలని ఆలయట్రస్ట్ బోర్డు చైర్మన్ బొర్రా రాధా కష్ణ (గాంధీ) కోరారు. కొత్త అన్న ప్రసాదం భవనం పనులు పూర్తి చేయడం, లడ్డు పోటు నిర్మాణం పూర్తి, క్యూ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి గురించి ఇంజినీర్లతో, అనంతరం నిర్మాణ కాంట్రాక్టర్స్ తో మాట్లాడి, ఎన్నిరోజుల్లో పూర్తి అవుతాయో లిఖిత పూర్వకంగా తెలపాలని, దేవదాయ కమిషనర్ ప్రతి రోజు ఈ పనులు పై నివేదిక అడుగుతున్నారని ఈవో శీనా నాయక్ పేర్కొన్నారు. సందర్శకులకు ఉపయోగపడే ప్రతీ పనిని త్వరగా చేయాలని, యాత్రికుల సంఖ్య పెరిగిన రీత్యా సదుపాయాల కల్పన మెరుగ్గా ఉండాలని చైర్మన్, ఈవో పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కోటేశ్వరరావు, రాంబాబు, పాల్గొన్నారు.

ఎంజి రోడ్డులో కీర్తిలాల్స్ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వజ్రాల ఆభరణాల పరిశ్రమలో ప్రసిద్ధ సంస్థ గ్లో బై కీర్తిలాల్స్ విజయవాడలో తన 8వ రిటైల్ షోరూమ్‌ను ప్రారంభించింది. విజయవాడ ఎంజీ రోడ్డులోని దరి కళానికేతన్ ఎదురుగా

ఏర్పాటు చేసిన ఈ షోరూమ్ కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాండ్ విస్తరణకు, సున్నితమైన, అధిక నాణ్యత గల సహజ వజ్రాల ఆభరణాలను మరింత విస్తృత వినియోగదారుల వర్గానికి అందించాలనే లక్ష్యంతో షోరూం ప్రారంభించామన్నారు. ముఖ్యంగా వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఆధునిక డిజైన్‌లను అందించడంలో ఈ విస్తరణ కీలకమైన ముందడుగుగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్లో బై కీర్తిలాల్స్' ఫ్రాంచైజీ పార్టనర్ సాయి లీల తదితరులు పాల్గొన్నారు.

27న సర్కిల్ వన్ కార్యాలయం వద్ద ధర్నా : సిపిఎం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ: పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 27న సర్కిల్ వన్ కార్యాలయం ఎదుట ధర్నాకు పిలుపునిచ్చినట్లు సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్య బాబు మీడియాకు వెల్లడించారు. బుధవారం కొత్తపేట మోటూరి హనుమంతరావు శ్రామిక భవనంలో ధర్నాకు సంబంధించిన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో సత్యబాబు మాట్లాడుతూ పశ్చిమ నగర పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రతి డివిజన్లో ప్రజల్ని చైతన్య పరుస్తూ కరపత్రాలను పంపిణీ, గ్రూప్ మీటింగులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ధర్నా జయప్రదం కోరుతూ వ్యాపార, కార్మిక వర్గాలను సంఘటితపరుస్తూ ప్రధాన కూడళ్లలో సమావేశాలు

నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వినతి పత్రాల ద్వారా అధికారులకు సమర్పించుటకు సిద్ధపడి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎండి మస్తాన్, జి వెంకట్రావు, పి రాజు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి : వైసిపి

ప్రజాశక్తి - తిరువూరు : ఏ.కొండూరు మండల ఎంపిపి భర్త కాలసాని చెన్నారావుపై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకోవాలని వైసిపి నాయకులు సిఐను కోరారు. పట్టుకున్న ఖాళీ ట్రాక్టర్ల విషయంలో పెద్ద మనిషిగా మాట్లాడటానికి వచ్చిన చెన్నారావుపై కేసు ఎలా నమోదు చేస్తారని సిఐను ప్రశ్నించారు. కంభంపాడు గ్రామానికి చెందిన ఐదు ట్రాక్టర్లు తెలంగాణకు అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా మండలంలోని అక్కపాలెం గ్రామానికి చెందిన కొంతమంది మంగళవారం అడ్డుకున్న విషయం తెలిసిందే. ట్రాక్టర్లు ఆపిన ప్రదేశం తెలంగాణ భూభాగంలో ఉండటంతో కల్లూరు పోలీసులు ట్రాక్టర్లను అక్కడ స్టేషన్‌కు తీసుకెళ్లి కేసు నమోదు చేశారు. బుధవారం ఖాళీగా వస్తున్న ట్రాక్టర్లను పోలీసులు అడ్డుకుని తిరువూరు స్టేషన్‌కు తరలించారు. దీనిపై మాట్లాడానికి వెళ్ళిన చెన్నారావును అదుపులోకి తీసుకుని మొత్తం పది మందిపై కేసులు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు కాలసాని నాగేశ్వరరావు, కోట జమలయ్య, జీ.కృష్ణారెడ్డి, యరమల రామచంద్రారెడ్డి, పాలెం ఆంజనేయులు, పర్సా నెహ్రూ, వెంకటరెడ్డి, బండారు పద్మ, శిర సాని ప్రకాశరావు తదితరులు పెద్ద సంఖ్యలో సీఐ కార్యాలయానికి వచ్చి అక్రమ అరెస్టులను ఖండించారు. చెన్నారావుపై కేసు పెట్టడం అన్యాయమని, అందరినీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై సిఐ స్పందిస్తూ తెలంగాణకు తరలిస్తున్న ఇసుక రవాణాలో చెన్నారావు పాత్ర ఉన్నందునే కేసు నమోదు చేశామని తెలిపారు. అయితే, అరెస్ట్ చేసి పది మందిని పోలీసులు కోర్టులో హాజరుపరిచారు.

ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి-మైలవరం : ఉరేసుకొని ఇంజనీరింగ్ విద్యార్థి మృతి చెందిన ఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో బుధవారం

చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జంగారెడ్డిగూడెం దేవరపల్లికి చెందిన గొర్రె అరవింద్ (22) స్థానికంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలో (సివిల్) బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. స్నేహితులతో కలిసి హాస్టల్లో ఉంటున్నాడు. గత కొంత కాలంగా ఆన్‌లైన్ బెట్టింగులకు అలవాటు పడి కొంతమంది స్నేహితుల వద్ద అప్పులు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం కళాశాలకు వెళ్లకుండా రూమ్‌లో ఉన్న ఫ్యానుకు ఉరేసుకున్నాడు. మిగతా స్నేహితులు కళాశాల ముగించుకొని గదికి వచ్చి చూడగా ఫ్యానుకు ఉరేసుకొని వేలాడుతూ ఉండటం గమనించి కళాశాల సిబ్బందికి సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

నేటి నుండి కేంద్ర జల సంఘం డైరెక్టర్ పర్యటన

ప్రజాశక్తి-విజయవాడ :జిల్లాలోని ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద ఉన్న పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల్లో పర్యటించి.. లక్ష్యాల సాధనలో పురోగతిని స్వయంగా

తెలుసుకునేందుకు కేంద్ర ప్రభారీ అధికారి నేషనల్ వాటర్ మిషన్ డైరెక్టర్ నేలపట్ల అశోక్‌బాబు ఈ నెల 23వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నెల 23న పెనుగంచిప్రోలు మండలంలో పెనుగంచిప్రోలుతో పాటు ముండ్లపాడు గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పర్యటించనుండగా.. 24న ఇబ్రహీంపట్నం మండలంలో ఇబ్రహీంపట్నంతో పాటు కాచవరం, కేతనకొండ, కొండపల్లి, జూపూడి, గుంటుపల్లి గ్రామాల్లో రోజంతా క్షేత్రస్థాయిలో పర్యటిస్తారు. ఈ నెల 25న జిల్లా కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్‌లు, అంగన్వాడీ కేంద్రాలు, చెత్త నుంచి సంపద సష్టి కేంద్రాలు (ఎస్‌డబ్ల్యూపీసీ), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే), ఉన్నత పాఠశాలలను సందర్శిస్తారు. అదేవిధంగా మండలస్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహిస్తారు. ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవసాయం, మౌలిక వసతులు తదితర అంశాలకు సంబంధించిన కీలక సామాజిక, ఆర్థిక సూచికల్లో పురోగతిపై చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేస్తారు. పర్యటనలో భాగంగా ఆయా గ్రామాల ప్రజలతోనూ మమేకమవుతారు.

స్పోర్ట్స్ కిట్లు అందజేత

ప్రజాశక్తి-విజయవాడ : పోలీసులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా ప్రశాంతంగా ఉన్నప్పుడు ప్రజలకు మెరుగైన సేవలు అందిచవచ్చునని పోలీసు కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు అన్నారు. పోలీస్ వెల్ఫేర్ ఫండ్ నుండి రూ.65 వేల నగదుతో రెండు వాలీబాల్ కిట్లు, రెండు క్రికెట్ కిట్లు, నాలుగు ఫుట్ బాల్స్, బ్యాట్మింటన్ కిట్‌లను సిపి రాజశేఖర బాబు, అడ్మిన్ డిసిపి కె.జి.వి.సరిత పోలీసు సిబ్బందికి బుధవారం అందజేశారు. ఈ సంధర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో పోలీసులు బిజీగా ఉండటం వలన శారీరక, మానసిక శ్రమ ఒత్తిడి మనపై అధికంగా ఉంటుందన్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేస్తున్నా... క్రీడలు మరింత ఉత్సాహాన్ని ఇస్తాయి పేర్కొన్నారు. పోలీసు శాఖలో ఫిజికల్ ఫిటనెస్ ఎంతో అవసరం, వ్యాయామం, క్రీడలు... పోలీసుల్లో మరింత ఉత్తేజాన్ని నింపుతాయన్నారు. క్రీడలతో మనకి తెలియకుండానే మనసికంగా ధఢత్వాన్ని పొందుతామన్నారు. ప్రజల్లో పోలీసులపై అంచనాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అందరూ వ్యాయామం, క్రీడల్లో పాల్గొని ఫిజికల్ ఫిటనెస్ పెంచుకుని ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారలు, సిబ్బంది పాల్గొన్నారు.

సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మైలవరం : మైలవరంలోని రాజాపేటలో బుధవారం సిసి రహదారి నిర్మాణ పనులకు టిడిపి నాయకులు శంకుస్థాపన చేశారు. సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ సిసి రోడ్డు లేకపోవడంతో రాజాపేట వాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారి ఇబ్బందులను స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ దష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుండి ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండలంలోని కాచవరం, గుంటుపల్లి, కేతనకొండ, కొటికలపూడి, జూపూడి, తుమ్మలపాలెం చిలుకూరు గ్రామాల్లో అక్టోబర్ 23 నుండి 30 వరకు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎంపీడీవో డి శకుంతల బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో సున్నా నుండి ఆరు సంవత్సరాలు వయసు గల పిల్లలకు ఆధార్ నమోదు చేయాలని, పెండింగ్ ఆధార్లు పూర్తి చేసే నిమిత్తం ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు.

జామ మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ మండలం దోమలూరు మండల పరిషత్ పాఠశాలలో ఎలోహీం సొసైటీ ఆధ్వర్యంలో 200 జామ మొక్కలు విద్యార్థులకు బుధవారం పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షులు రామస్వామి, సభ్యులు శ్రీనివాసరావు జిలాని, మాధవిలతా తదితరులు మొక్కలు పంపిణీ చేశారు.

రైతు బజార్ తనిఖీ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ రైతు బజార్‌ను మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి బుధవారం తనిఖీ చేశారు. కూరగాయల వ్యర్థాలను మున్సిపల్ ట్రాక్టర్‌లలో నింపాలని, దుర్వాసన వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ రవికుమార్, సూపర్వైజర్లు శ్రీహరి, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

వేతన బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఎపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం జగ్గయ్యపేట డిపోలో డిపో కమిటీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మిగిలిన బకాయిలు, వేతన సవరణ, ఐఆర్ ప్రకటన త్వరగా ఇప్పించాలని, స్త్రీ శక్తి పథకం అమలు తరువాత విపరీతంగా పెరిగిన రద్దీకి అనుగుణంగా బస్సులు పెంచాలని, కొత్త సిబ్బంది నియామకాలు చేపట్టాలని, డిపోలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని, డ్యూటీ చార్టులు వెంటనే వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి పసుపులేటి శ్రీనివాస్, డిపో అధ్యక్షులు కల్యాణం కష్ణారావు, డిపో కార్యదర్శి ఆనంద్, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జె సాంబశివరావు, సి సి ఎస్ డెలిగేట్ చిలకా నాగేశ్వరరావు, గారేజీ కార్యదర్శి వి శివగోపి మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

బ్యూటీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : నవంబర్ 3 నుంచి అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ మహిళలకు బ్యూటీషియన్, స్త్రీ పురుషులకు డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులలో ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. బుధవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో ఈ మేరకు పోస్టర్లను ఆవిష్కరించారు. డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన స్కిల్ హబ్‌లో ఈ శిక్షణ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. మహిళలకు బ్యూటీషియన్, శ్రీ పురుషులకు డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులలో ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలలోపు వయస్సు గల మహిళలు ఈ శిక్షణ పొందవచ్చునని తెలిపారు. నియోజకవర్గంలోని 6 మండలాల్లోని మహిళలు స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం ను ఉపయోగించుకొని ఈ శిక్షణ పొంది ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే కోరారు. మరిన్ని వివరాలకు 7995534572 నెంబర్కు ఫోన్ చేసి సంప్రదించాలని స్కిల్ హబ్ కోఆర్డినేటర్ జి. పద్మజ కోరారు.

మాట్లాడుతున్న బ్యాంకు చైర్మన్ దిలీప్‌కుమార్

సుందరీకరణ పేరుతో గోతులు

- పూడ్చకపోవడంతో ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : గన్నవరంలో గాంధీబొమ్మ సెంటర్ ప్రాంతంలో జరుగుతున్న సుందరీకరణ పనుల్లో భద్రతపై నిర్లక్ష్యం కనబడుతోంది. నయామ్ లాబరేటరీ ఆసుపత్రి వద్ద ఆర్చ్ కట్టేందుకు తవ్విన సుమారు 20 అడుగుల లోతు గొయ్యి అకాల వర్షాలతో నీటితో నిండి ప్రమాదకర స్థలంగా మారింది. ఈ గొయ్యి చుట్టూ ఎలాంటి ఫెన్సింగ్ లేకుండా, ప్రమాద హెచ్చరిక బోర్డు లేకుండా ఉండటంతో పాదచారులు, వాహనదారులు తీవ్రమైన ప్రమాదానికి గురవుతున్నారు. రాత్రి సమయంలో ప్రమాదం జరిగే అవకాశాలు మరింత ఎక్కువగా ఉన్నాయి. ఈ ప్రమాదకర ప్రదేశం లో గన్నవరం పంచాయతీ లేదా సంబంధిత గుత్తేదారులు తక్షణమే రక్షణ చర్యలు చేపట్టి, గొయ్యి చుట్టూ ఫెన్సింగ్ చేయడం, ప్రమాద హెచ్చరిక బోర్డులను వేయడం ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు. ప్రమాదం జరగకముందే అధికారులు తగిన నివారణ చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

గన్నవరం పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవ రావు వివరణ : సుందరీ కరణలో బాగంగా పనులు జరుగు తున్నాయి. వర్షం పడడంతో గోతులలో నీళ్ళు చేరాయి. ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నాం.

గోతిలో కర్ర అడ్డుపెట్టిన దృశ్యం

బీచ్ రోడ్డులో నేలకొరిగిన భారీ వృక్షం

చెట్టును తొలగిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం మంగినపూడి పంచాయతీ పరిధిలోని బీచ్ రోడ్డు లో భారీ వర్షాల నేపథ్యంలో వీచిన గాలివానకు బీచ్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో బుధవారం భారీ వక్షం నేల కొరిగింది. శ్రావణమాసం సందర్భంగా బీచ్‌కు వెళ్ళే పర్యాటకులతో రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారి లో వక్షం పడిపోయి ప్రయాణికులకు, గ్రామస్థుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. విషయం తెలుసుకున్న పంచాయతీ సిబ్బంది తక్షణం స్పందించి రహదారికి అడ్డంగా పడి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న వక్షాన్ని మచిలీపట్నం పోర్ట్ సైట్ ఇంచార్జి ప్రతాప్ కుమార్ సహాయంతో తొలగించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కె వీరస్వామి, అగ్నిమాపక సిబ్బంది కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

హంసలదీవి బీచ్ గేట్లు మూసివేత

ప్రజాశక్తి-కోడూరు : అల్పపీడన ప్రభావంతో హంసలదీవి బీచ్ గేట్లు మూసి వేస్తున్నట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగమణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం సముద్రపు అలలు ఎగిసిపడు తున్నం దున, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం నుంచి రెండు రోజులు పాటు పాలకాయతిప్ప వద్ద ఉన్న హంసలదీవి బీచ్ గేట్లు మూస వేస్తున్నామన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ఓపెన్ కరాటే పోటీల్లో డా॥కెకెఆర్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుడివాడ : ఇటీవల చెన్నైలోని డిజిజెయిన్ స్టేడియంలో జరిగిన పోటీల్లో 4వ అల్ ఇండియా మవాతికా షిటోరియో ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌ను కెకెఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నట్లు స్కూల్ ప్రిన్సిపల్ పి.లక్ష్మీప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు బి.చాతుర్యసాయిశ్రీ, కె ధాత్రికలు ప్రథమ స్థానం, కె.దేదిప్య, సిహెచ్ భవగ్యలు ద్వితీయ, కె.ఆనందిక, పి.పనీషా, ఎస్ తారుణ్యలు తృతీయ స్థానంలో విజయం సాధించినట్లు తెలిపారు. అద్భుతమైన అట తీరును కనబరిచిన విద్యార్థులను, కోచ్ మడక సత్యఅన్వేష్‌లను పాఠశాల ఆవరణలో బుధవారం పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ సత్యారామ్, జ్యోతి, ప్రశాంతి పాల్గొన్నారు.

మచిలీపట్నం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు పూర్వ వైభవం

- నూతన చైర్మన్ దిలీప్ కుమార్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం కోపరేటివ్ అర్బన్ బ్యాంకుకు పూర్వ వైభవం తీసుకువస్తామని నూతన పాలకవర్గం చైర్మన్ ఐ దిలీప్‌కుమార్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఆర్ అంబ్ బి అతిథి గృహంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో దిలీప్ కుమార్ మాట్లాడుతూ నూతన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం గురువారం (నేడు) జరుగుతుందని, తనతోపాటు పాలకమండలి సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. 105 సంవత్సరాల చరిత్ర గల మచిలీపట్నం అర్బన్ బ్యాంకు కు పూర్వ వైభవం తీసుకు రావడానికి కషి చేస్తామన్నారు. బ్యాంక్ చైర్మన్ గా పనిచేసిన మాజీ మంత్రి స్వర్గీయ నడకుదిటి నరసింహారావు హయాంలో బ్యాంకు ఎంతో అభివద్ధి చెందిందని ఆ తర్వాత కాలంలో తిరగమనంలోకి వెళ్లిందన్నారు. గురువారం జరిగే ప్రమాణ స్వీకారం నాటికి కోటి రూపాయలు డిపాజిట్లు సేకరించే లక్ష్యంతో నూతన పాలకవర్గం ప్రయత్నం చేసి సఫలికృతులయ్యామన్నారు. బ్యాంకు డైరెక్టర్లు వేము కోటేశ్వరరావు, నూకల రమాదేవి అరుణ కుమారి, వంపుగడవల చౌదరి, పోతాబత్తుల పాండురంగారావు, సూరిశెట్టి హరికష్ణ, బొర్రా శ్రీనివాస్ గున్నం నాగరాజాన్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-పమిడిముక్కల : మండలంలోని తాడింకి పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సిహెచ్ రవికుమార్ శ్రీశ్రీ కళావేదిక రాష్ట్రకోఆర్డినేటర్‌గా ఎన్నిక కావడం అభినందనీయమని తాడంకి పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎలమంచిలి నాగ శివ ప్రసాద్ అన్నారు. బుధవారం పాఠశాలలో రవికుమార్‌ను సన్మానించారు. ఉపాధ్యాయులు విజయకుమార్ అభినందించారు

బ్యాంకును సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి మొవ్వ: మొవ్వ పిఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ లోని వృత్తి విద్య కోర్సు లోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) లో శిక్షణ పొందుతున్న 9,10 తరగతుల విద్యార్థులు 50 మందికి పైగా ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా బుధవారం మొవ్వలోని బ్యాంక్ ఆఫ్ బరోడా ను సందర్శించారు. బ్యాంకు లావాదేవీలపై అవగాహన బ్యాంకు మేనేజర్ ఎల్. సాయి రాఘవేంద్ర కల్పించారు. ప్రధానోపా ధ్యాయురాలు నిమ్మగడ్డ ఉమాశ్రీ,ఉపాధ్యాయురాలు వల్లూరి సునీత పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుని సన్నిధిలో ఇన్ఫర్మేషన్ కమిషనర్

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషనర్ ఏ. ఉదయ భాస్కర్ రెడ్డి కుటుంబసమేతంగా బుధవారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం ఉదయ భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకొనగా, ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. అనంతరం వారికి ఆలయ మర్యాదలతో ఆలయ సూపరెంటెంట్ అచ్యుత మధుసూదన్ రావు సత్కరించి, ప్రసాదాలను అందజేసి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు.

పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం లోని స్థానిక వైజెఆర్‌డియంయస్ పాలిటెక్నిక్ కాలేజీలో బుధవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు పాలిటెక్నిక్ పరీక్షలపై అవసరమైన ప్రత్యేక అవగాహన, పరీక్ష విధానంపై మచిలీపట్టణం ప్రభుత్వ పాలిటెక్నిక్ మెకానికల్ విభాగాధిపతి ఎన్ శ్రీనివాస శర్మ పాల్గొని అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రవికుమార్, పాలిటెక్నిక్ ఇంచార్జి డాక్టర్ టి నాంచారయ్యా, వివిధ విభాగాధిపతులు , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్ డివిజన్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-ఉయ్యూరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ డివిజన్ స్థాయి అండర్ 14, అండర్-17 బాల, బాలికల షటిల్ బ్యాడ్మింటన్, చెస్, యోగా టీమ్‌ల ఎంపిక పోటీలు డీవైఈవో పద్మారాణి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా డీవైఈవో మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల పట్ల అసక్తి కనపరచి ఉత్తమ క్రీడాకారులుగా ఎదిగి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు గడించాలన్నారు. ఎంఈవో-2 ఎన్. సుధారాణి, జడ్పీస్కూల్ హెచ్ఎం టీవీ నాగేశ్వరరావు, డివిజన్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పోటీల్లో ఎం పికైన విద్యార్థులు త్వరలో జరుగబోయే జిల్లాస్థాయి సెలక్షన్లో పాల్గొంటారని డివిజన్ కోఆర్డినేటర్ కంచర్ల బాలస్వామి తెలిపారు.

అబద్ధాలతో మభ్యపెడుతున్న చంద్రబాబు : మాజీ ఎంఎల్ఎ సింహాద్రి

ప్రజాశక్తిలి-అవనిగడ్డ : మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, తిరిగి అదే రకమైన అబద్ధాలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు విమర్శించారు. ఆయన పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గూగుల్ డేటా సెంటర్ విశాఖపట్నంకి రావడం పట్ల గొప్ప విజయం సాధించినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని, డేటా సెంటర్తో లక్షలాది ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు అన్నారు. ఇది పచ్చి అబద్ధమని డేటా సెంటర్ వల్ల అధిక విద్యుత్తు, నీటిని వినియోగించుకుంటారని, కేవలం 300కు మించి ఉద్యోగాలు రావని రమేష్ ాబు తెలిపారు. ఈ డేటా సెంటర్ లను అమెరికాలో ప్రజలు తిరస్కరిస్తున్నారని, డేటా సెంటర్లను వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శనలు కూడా చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అవనిగడ్డ నియోజకవర్గంలో కూడా కరకట్ట నిర్మాణం తన తాత తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రాం గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వం రూ 109 కోట్ల తో ఏటి మొగ్గ ఇదురు మండి బ్రిడ్జి మంజూర అయిందని టెండర్లు పిలిస్తే ఎన్నికల రావడం వల్ల కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రాలేదన్నారు. దానిని తిరిగి నిర్మించాలని దృష్టి లేకుండా తన తండ్రి మండల వెంకటకష్ణారావు శతజయంతి వేడుకల పేరుతో అభివద్ధిని వదిలేసి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. 17 మెడికల్ కాలేజీలు ఒకేసారి జగన్ ప్రభుత్వం తీసుకొస్తే, వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేయడానికి చూస్తున్నారని, దీనితో ప్రజలకు అవగాహన కల్పించేందుకు చైతన్య పరిచేందుకు కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని వైఎస్ ఆర్సిపి ప్రారంభించిందన్నారు. ఈ సందర్భంగా కోటి సంతకాల సేకరణ పోస్టర్లను రమేష్ బాబు వైసీపీ నాయకులు ఆవిష్కరించారు. జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర కార్యదర్శి గాజుల జయ గోపాల్ పాల్గొన్నారు .



కోటి సంతకాల బ్రోచర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-చందర్లపాడు: విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని మాజీ జడ్పీటీసీ, కోనాయపాలెం పీఏసిఎస్ బ్యాంక్ చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్ ఆకాంక్షించారు. బుధవారం పవర్ మిక్ ప్రతినిధి వాసిరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చందర్లపాడు మండలంలోని కోనాయపాలెం గ్రామంలో ఎంపీఎంపీ, ఉర్దూ ప్రభుత్వ పాఠశాలల్లో వంద మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు వాసిరెడ్డి ప్రసాద్ పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం సిహెచ్.ఎన్.ఎస్ రాణి, ఉపాధ్యాయులు, వెలుగు మిత్ర వనపర్తి జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు

సిఎం సహాయనిధి చెక్కు అందజేత



ప్రజాశక్తి-వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలం నవాబుపేట గ్రామానికి చెందిన ఉప్పులూరి స్వామి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ, శస్త్రచికిత్స కోసం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం రూ.1,75,000 చెక్కు మంజూరు చేసింది. బుధవారం ఎన్ఒసి చెక్కును ఎమ్మెల్యే స్వయంగా బాధిత కుటుంబ సభ్యులకు తన కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, రాష్ట్ర తెలుగు రైతు సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి జామ ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

మెప్మా సిబ్బందికి చీరలు పంపిణీ

ప్రజాశక్తి -జగ్గయ్యపేట: పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సిబ్బందికి బుధవారం ఎమ్మెల్యే రాజగోపాల్ స్వగృహంలో పట్టు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, శ్రీదేవిలకు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా ముఖ్య అతిథులుగా పాల్గొని సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో మహిళా స్వయం సహాయక బందాలను (ఎస్ హెచ్ జి) బలోపేతం చేయడంలో, వారికి రుణాలు అందించడంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మెప్మా సిబ్బంది సేవలు అపారమైనవని కొనియాడారు. అనంతరం మెప్మా సిబ్బందికి ఎమ్మెల్యే రాజగోపాల్, చైర్మన్ రాఘవేంద్ర చేతుల మీదుగా పట్టు చీరలను పంపిణీ చేశారు.

మహిళ హత్య కేసులో నేరస్తుడి అరెస్ట్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 11 న కొండపల్లి ఐ డి ఏ సమీపంలో మహిళ అనుమానాస్పద స్థితిలో మతి చెందిందని ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ వారు ప్రత్యేక బందాలుగా ఏర్పడి దర్యాప్తు చేశారని, కేస్ మిస్టరీని ఛేదించినట్టు తెలిపారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండపల్లి శర్మ సిలిండర్ కంపెనీ వద్ద బుధవారం ఉత్తరప్రదేశ్ కు చెందిన తిమల్ ను అరెస్టు చేసినట్టు తెలిపారు. హతురాలు మణి కి, ముద్దాయి తిమల్ కు పరిచయం ఉన్నట్టు, గతంలో శారీరక సంబంధం ఉన్న ఆమెను మళ్ల కలవమని అడగ్గా ఆమె నిరాకరించడంతో హత్య చేసినట్లుగా ఒప్పుకోవడంతో అరెస్టు చేసినట్లు తెలియజేశారు. కేసు పురోగతి కోసం కృషి చేసిన ఎస్ఐ సేనాపతి శ్రీనివాసరావు, జె కనక కుమార్, పివి ఆంజనేయులు, సంతోష్‌లను అభినందించారు.

అడుగడుగునా గోతులే..

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణంలోని పాత తిరువూరు పొలిమేర సెంటర్ నుండి పాత కోర్టు, రామాలయం, బాలికల బీసీ హాస్టల్, ముత్యాలమ్మ గుడి, డిగ్రీ కాలేజీ, బాలుర బీసీ హాస్టల్ మీదుగా మధిర రోడ్డుకు వెళ్లే ప్రధాన రహదారిపై అడుగడుగునా గోతులు ఏర్పడి ప్రమాద హెచ్చరికలను చూసిస్తున్నాయి. కొన్నిచోట్ల గోతులు చిన్న పాటి నీటి కుంటలను తలపించటంతో వాహనదారులు గోతుల్లో పడి గాయాలపాలవుతున్నారు. ఈ రోడ్డును అభివృద్ధి చేయాలని నగర పంచాయతీ అధికారులకు, పాలక వర్గానికి మొరపెట్టుకున్నా వారిలో ఏ మాత్రం చలనం లేకపోగా.. ఆ రోడ్డు ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్

డిపార్టుమెంటుదనిచెబుతూ తమ బాధ్యత నుండి తప్పుకుంటున్నారని పాత తిరువూరు ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అత్యవసర మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందించాలి

ప్రజాశక్తి-వీరులపాడు : కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ పథకం కింద ఇచ్చే రూ.20 వేలను కౌలు రైతులకు అందజేయాలని కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి చాట్ల రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రతి కౌలు రైతుకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చిందని, గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీని విస్మరించిందని తెలిపారు. నూతన కౌలు చట్టాన్ని అమలు చేసి ఎలాంటి షరతులు లేకుండా కౌలు రైతులందరికీ సిసిఆర్‌సి కార్డులు ఇవ్వాలన్నారు. అన్నదాత పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు అందించాలని, సమగ్ర ఉచిత భీమా సౌకర్యం కల్పించాలన్నారు. 90 శాతం సబ్సిడీతో విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు ఇవ్వాలన్నారు. వీటితోపాటు కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

భారీ వర్షాలతో పత్తి పంటకు నష్టం

ప్రజాశక్తి-కంచికచర్ల : బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో బుధవారం ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం నుండి వాతావరణం ఒక్కసారిగా చల్లబడి ఈదురు గాలులు వీచాయి. అంతలో భారీ వర్షం కురిసింది. విజయవాడ నగరంతో పాటు కంచికచర్ల, నందిగామ, మైలవరం ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. ప్రధాన పట్టణాల్లో రోడ్డుపై వర్షం నీరు ప్రవహిస్తోంది. ముసురు ప్రభావంతో మెట్ట ప్రాంతాల్లో సాగు చేసిన పత్తి పంటకు ఆపార నష్టం వాటిల్లింది. జిల్లాలో ఈ ఏడాది లక్ష ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారు. మొదటి దశ పత్తి కాపుకు వచ్చింది .ఈ నెల మొదటి వారంలోనే పత్తి తీతలు ప్రారంభం కావాల్సి ఉంది. అకాల వర్షాలకు పత్తికి నష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కురిసిన భారీ వర్షానికి, ముసురు ప్రభావానికి పత్తి గుల్లగా మారింది. ఎకరాకు 2 క్వింటాళ్ల చొప్పున తీయాల్సిన పత్తి చేతికి రాకుండా పోతుందని, పగులుతున్న పత్తి కాయలు వర్షానికి తేమ ఆరక కుళ్ళి పోయే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు..

కొలికపూడి సేవలు మాకొద్దు

- ఎమ్మెల్యేపై దేశం నేతల ఆగ్రహం

ప్రజాశక్తి ఎ.కొండూరు : తిరువూరు నియోజకవర్గ ప్రజానీకానికి నీవెవరో తెలియదని, తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాల మేరకు తిరువూరు నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు కష్టపడి నిన్ను గెలిపించామని, ఎంపీ కేశినేనిని విమర్శించే స్థాయి లేదని ఎ. కొండూరు మండలానికి చెందిన టిడిపి నాయకులు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుపై బహిరంగంగా విమర్శలు చేశారు. బుధవారం మండల కేంద్రమైన ఎ.కొండూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు భరోతు పీక్లా నాయక్, మండల బీసీ నాయకులు, చీమలపాడు పిఎసిఎస్ అధ్యక్షుడు బెజవాడ శంకర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే

కొలికపూడి శ్రీనివాసరావు విధానాల వల్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా మట్టి, ఇసుక మాఫియా, రేషన్ మాఫియా, మద్యం మాఫియాలు నిర్వహిస్తూ కోట్లాది రూపాయలు దండుకుంటున్నాడని ఆరోపించారు. ఎమ్మెల్యే సేవలు మాకొద్దని, ఎమ్మెల్యేను పార్టీ అధిష్టానం వెంటనే భర్తరఫ్ చేసి తిరువూరు నియోజకవర్గానికి వెంటనే ఇన్చార్జ్‌ని నియమించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

ప్రజాశక్తి-వత్సవాయి : విద్యార్థులు ఎంచుకున్న రంగాల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్ఐ అర్జున్ అన్నారు. పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా పెనుగంచిప్రోలు మండలంలోని శ్రీ చైతన్య స్కూల్లో 8, 9, 10 తరగతులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుగంచిప్రోలు ఎస్‌పై అర్జున్ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ గిరిసాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోక్సో చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని గౌరవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నందిగామ శక్తి టీం ఎస్సై శ్రీనివాసరావు, హనుమయ్య ఆధ్వర్యంలో పిల్లలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాడ్ టచ్.. గుడ్ టచ్, సైబర్ క్రైమ్, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా నో హెల్మెట్, నో డ్రైవింగ్, నో లైసెన్స్ ఇతర అంశాలపై వారికి వివరించారు. ముఖ్యతిథిగా నందిగామ ఏసిపి తిలక్, సిఐ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి యువకుడు మృతి

ప్రజాశక్తి-మైలవరం :

పురుగుమందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం పుల్లూరు పంచాయతీ శివారు సీతారాంపురం తండాలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం సీతారాంపురం తండాకు చెందిన బాణావతు జమలయ్య (22) ఈ ఏడాది మార్చి నెలలో ఏ కొండూరు మండలం కుమ్మరి కుంట తండాకు చెందిన యువతిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. దీపావళికి అత్తగారింటికి వెళ్లి వచ్చారు. అనంతరం మంగళవారం సాయంత్రం తండాకు సమీపంలో ఉన్న ఫారెస్ట్ భూముల్లోకి వెళ్లి పురుగుల మందు తాగి బంధువులకు ఫోన్ చేశాడు. బంధువులు ఘటన స్థలానికి చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్న జమలయ్యను విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం జమలయ్య మృతి చెందారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గొప్ప ప్రయోజకులుగా ఎదగాలి

ప్రజాశక్తి - తిరువూరు : ఉన్నత చదువుకుని గొప్ప ప్రయోజకులుగా ఎదగాలని మహిళా సంరక్షణ కార్యదర్శి విజయలక్ష్మి ఆడపిల్లలకు విజ్ఞప్తి చేశారు. తిరువూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థునలకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివి సమాజంలో ఉన్నతమైన వ్యక్తులుగా గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. అనంతరం కిశోర్ బాలికల గోడ పత్రికలను ఆవిష్కరించారు.

పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ చైర్‌పర్సన్‌గా సాదం శ్రీనాథ్

విజయవాడ రూరల్ : కంద్రిక సంఘం లిమిటెడ్ ప్రాథమిక వ్యవసాయ పరపతి బ్యాంక్ నూతన త్రిసభ్య కమిటీ బుధవారం ప్రమాణ స్వీకారం చేసింది. నూతన త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా సాదం శ్రీనాథ్, డైరెక్టర్లుగా పొన్నం శేషగిరి, దేవిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు హాజరై త్రిసభ్య కమిటీ చైర్మన్, డైరెక్టర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మేనేజర్ పీవీ శ్రీనివాసరావు, సూపర్వైజర్ వి సాయికుమార్, సొసైటీ సీఈవో ఎస్ వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: చిల్లకల్లు గ్రామంలోని స్వాతంత్ర సమరయోధుడు, వడ్డెర జాతి ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం గురువారం సాయంత్రం 4 గంటలకు ఆవిష్కరిస్తున్నట్లు ఓబన్న విగ్రహ కమిటి కన్వీనర్ తాళ్ళూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విజయవాడు పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, రాష్ట్ర వడ్డెర కుల నాయకులు హాజరవుతున్నారని, ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో వడ్డెర కుల బంధువు మిత్రులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని కోరారు.

పాస్టర్‌పై పోక్సో కేసు

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్లలో ఓ బాలిక పట్ల పాస్టర్ అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగు చూసింది. దీంతో పాస్టర్‌పై కంచికచర్ల పోలీస్ స్టేషన్లో ఫోక్సో కేసు నమోదు అయింది. కంచికచర్ల ఎస్సై విశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక న్యూ అంబేద్కర్ కాలనీకి చెందిన 14 సంవత్సరాల బాలికను అదే కాలనీలో ఉంటున్న పాస్టర్ భట్టు సుధీర్ కుమార్ సుమారు 6 నెలల క్రితం చర్చిలో ప్రార్థనకు వచ్చిన సమయంలో అసభ్యంగా ప్రవర్తించినట్లు తెలిపారు. అప్పటి నుండి బాలికను బెదిరిస్తూ వేధింపులకు గురి చేస్తున్నాడు. విషయం తెలుసుకున్న బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పాస్టర్ సుధీర్ కుమార్‌పై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కొక్కిలిగడ్డ పిఎసిఎస్ చైర్మన్‌గా నాగేశ్వరరావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం కొక్కిలిగడ్డ పిఎసిఎస్ చైర్ పర్సన్‌గా బొబ్బర్లంక గ్రామానికి చెందిన కోనేరు నాగేశ్వరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులుగా కూడా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్, మోపిదేవి మండల ఇంచార్జ్ లీలావతి, పిఎసిఎస్ కార్యదర్శి నాగమునీంద్రరావు, బొబ్బర్లంక, కొక్కిలిగడ్డ ప్రముఖులు దొప్పలపూడి జగదీష్, కొక్కిలిగడ్డ ఉపసర్పంచ్ ముమ్మనేని బాబురావు పాల్గొన్నారు.

నేడు స్టడీ సర్కిల్

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : 'ట్రంప్ సుంకాలు - భారతదేశంపై ప్రభావం' అనే అంశంపై గురువారం సాయంత్రం 4.30 గంటలకు గన్నవరం ఎన్‌జిఓ.హెూంలో స్టడీ సర్కిల్ నిర్వహిసున్నట్లు స్టడీ సర్కిల్ కన్వీనర్ మరీదు వరప్రసాద్ కోరారు. ఈ స్టడీ సర్కిల్‌కు ప్రజాశక్తి పత్రిక సహసంపాదకులు వి.రాంభూపాల్, ప్రముఖ న్యాయవాది అనుమోలు వెంకటెశ్వరరావు, గన్నవరం బాలోత్సవ ప్రధాన కార్యదర్శి కర్రా వరప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండ లాల ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు హాజరు కావాలన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-పామర్రు : పామర్రు టౌన్‌లో పరసా శివ శంకర్ కి 3,54,250 రూ నగదు చెక్కును, ఆరేపల్లి వెంకట కష్ణ రావుకి 1,29,356 రూపాయల నగదు చెక్కును బుధవారం పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా లబ్ధిదారుల గృహాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యు లకు అందించారు. పామర్రు టిడిపి అధ్యక్షుడు పరసా సుబ్రహ్మణ్యం, కార్యదర్శి మంతెన రామాంజనేయులు పాల్గొన్నారు.

కలుపు మందులను ఇసుకలో కలిపి చల్లాలి : ఎడిఎ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కలుపు మందులను ఇసుకలో కలిపి చల్లాలని ఏడిఎ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం మచిలీపట్నం మండలంలోని పోతేపల్లి గ్రామంలో వ్యవసాయశాఖ, జిల్లా వనరులకంద్రం, భూసారం, భూఆరోగ్యము, భూసార పరీక్ష పత్రంపై ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస యోజన ద్వారా అవగాహన కార్యక్రమం ఆర్‌ఎస్‌కె లో నిర్వహించారు.

దాళ్వా పంటలకు సాగునీరు అందించాలని వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కష్ణా) : పెడన నియోజవర్గం లోని బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల రైతుల విజ్ఞప్తి మేరకు దాళ్వా పంటకు సాగునీరు అందించాలాని పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం జిల్లా కలెక్టర్ డికె బాలాజీని కలసి రైతుల పక్షాన వినతి పత్రం అందజేశారు. అనంతరం అనంతరం కృష్ణ ప్రసాద్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నియోజకవర్గం లోని రైతులు రెండో పంట దాల్వా పంటకు సాగునీరు అందించాలని కోరామన్నారు. నియోజకవర్గం జిల్లాలో శివారు ప్రాంతమని, సముద్రానికి ఆనుకుని ఉన్న ప్రాంతం అన్నారు. సముద్రం దగ్గర ఉండటం వలన అక్కడి భూముల్లో ఉప్పునీరు ఎక్కువగా ఉంటుందన్నారు. రెండో పంట వేయకపోతే భూములన్ని పాడైపోయే పరిస్థితి ఉందన్నారు. అందువలన రైతాంగం రెండో పంట కావాలని కోరుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ దాల్వ పంటకు సాగునీరు అందించే అంశాన్ని పరిశీలించి మంత్రుల దష్టికి తీసుకుని వెళ్లి త్వరలో తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారన్నారు. నతి పత్రం ఇచ్చిన వారిలో నియోజకవర్గంలోని రైతులు, సాగునీటి సంఘాల అధ్యక్షులు ఉన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎంఎల్ఎ కృష్ణప్రసాదు

పంట మొత్తం కొనుగోలు చేయాలని వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి : రైతుల పండించిన పంట మొత్తం కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం పిలుపుమేరకు చల్లపల్లి మండల కమిటీ ఆధ్వ ర్యంలో బుధవారం డిప్యూటీ తాహశీల్దార్ శ్రీలతకు రైతు, కౌలు రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంచకర్ల రంగారావు మాట్లాడుతూ ఈ సార్వా సీజన్లో రైతులు పండించిన పంటలో 50 శాతం మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించటం హాస్యాస్పదమన్నారు. 50 శాతం ధాన్యాన్ని స్థానికుల అమ్ముకోవాలని ప్రభుత్వ సూచనలు దళారులకు లాభాలు చేకూర్చేయుగా ఉన్నాయన్నారు. ఇలాంటి ప్రకటనల వల్ల రైతులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కాంప్లెక్స్ ఎరువులపై 100 రూపాయలు పెంచినట్లు ప్రకటించిందని అన్నారు. ఇప్పటికే ఇప్పటికే వ్యవసాయంలో పెట్టుబడి పెరిగి రైతులు నష్టాలు కూరుకుపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు, జిల్లా కౌలు సంఘం నాయకులు వాకా రామచంద్రరావు, కౌలు రైతు సంఘం మండల నాయకులు లంకపల్లి సత్యనారాయణ, మహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు.

ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు హర్షణీయం : జనసేన

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : కందుకూరులో జరిగిన లక్ష్మి నాయుడు హత్య కేసు పరిశోధనను ప్రత్యేక ట్రిబ్యునల్‌తో దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశించిన కూటమి ప్రభుత్వం చర్యలు ప్రజల్లో నెలకొన్న అపోహలు తొలగించడానికి దోహదపడుతుందని జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షులు గడ్డం రాజు పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అభివద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ విష ప్రచారాలు చేస్తుందని విమర్శించారు. ఇటువంటి సంఘటనలు జరగడం అత్యంత విచారకరమని, మతుని కుటుంబానికి, గాయపడిన వారికి ప్రభుత్వం ఆర్థిక సాయంతో పాటు భూమిని కేటాయించడంతోపాటు పిల్లల చదువులకు బాధ్యత తీసుకుందన్నారు. ఈ కేసులో విచారణ వేగంగా జరిగేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేయాలని ఆదేశించడం దోషులను వెంటనే శిక్షించేందుకేనని పేర్కొన్నారు.

కొమరం భీమ్‌కు నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి : ఆదివాసీల హక్కుల ఆత్మగౌరవం కోసం అలుపెరగని పోరాటం చేసిన కొమరం భీమ్ పోరాటం స్ఫూర్తి ఆదర్శనీయమని ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. మండల పరిధిలోని పురిటిగడ్డ ఎస్సీ కాలనీలో కొమరం భీం జయంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ బాబు మాట్లాడుతూ గిరిజనుల అస్తిత్వం కోసం జల్, జంగల్, జమీన్ నినాదంతో కొమరం భీమ్ బ్రిటిష్ కాలంలో దోపిడీదారులపై చారిత్రాత్మక పోరాటం చేశారన్నారు. ఆదివాసీలలో చైతన్యం,పోరాట స్ఫూర్తి నింపిన చరిత్ర మరవని పోరాటయోధుడు కొమరం భీమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా ప్రసాద్, రమాదేవి, కుంభా లక్ష్మీదుర్గ, కనకదుర్గ, లక్షణ తదితరులు పాల్గొన్నారు.

విద్వాన్ విశ్వంకు ఘన నివాళి

ప్రజాశక్తి - గుడివాడ : సామాజిక సమస్య లను నిశితంగా పరిశీలించి సాంఘిక దురాచారాలను తన కలంతో నిశితంగా ఖండించిన విద్వాన్ విశ్వం చిరంజీవి అని ప్రముఖ తెలుగు సంస్కృత పండితులు కవి తుమ్మూరు రామలక్ష్మణాచార్యులు అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో బుధవారం సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో విద్వాన్ విశ్వం 110 వ జయంతి సభ సురేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సభలో రామలక్ష్మణాచార్యులు మాట్లాడుతూ విశ్వం సంస్కృత, ప్రాకృత రష్యన్, చైనీ తదితర భాష లోని పలు కావ్యాలను తెలుగులోకి అనువదించారని, కమ్యూనిస్టు యోధుడు కరిమెల నాగిరెడ్డితో కలసి స్వాతంత్ర్య ఉద్యమంలోను, కమ్యూనిస్టు ఉద్యమాలలోను పాల్గొన్నారని, నేటి యువత విశ్వం కవిత్వాన్ని ఆదర్శంగా తీసుకుని కవితా రచన చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రామలక్ష్మణాచార్యులు రచన సృష్టికర్త శతకాన్ని వంగిపురపు వీర రాఘవచార్యులు సభకు పరిచయం చేశారు. సాహిత్య అభిమానులు యలమర్తి కోటేశ్వరరావు, వసుధ బసవేశ్వర రావు. కొమ్ముల సురేష్, అవిరినేని వెంకటేశ్వరరావు, లగ్గిశెట్టి ప్రసాద్, సమీర్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి నవంబర్ నెల మూడో తేదీ నుంచి చేపట్టనున్న సమ్మెకు సంఘీభావంగా బుధవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో మచిలీపట్నం మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. సీనియర్ నాయకులు మోదుమూడి రామారావు, యూనియన్ నాయకులు ఎర్రం శెట్టి ఈశ్వరరావు తదితరులు నేతత్వంలో పారిశుధ్య కార్మికుల పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు.

ధర్నాకు తరలిన శ్రీరామ్‌మూర్తి

ప్రజాశక్తి-అవనిగడ్డ : విజయ వాడలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆంధ్రరత్న భవనంలో డిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ బకాయిల గురించి నిర్వహించిన ధర్నాలో అవనిగడ్డ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ అందే శ్రీరామ్‌మూర్తి పాల్గొన్నారు. సందర్భంగా ఆరోగ శ్రీ బకాయిలు తక్షణమే చెల్లించి పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాలని శ్రీరామ్ మూర్తి డిమాండ్ చేశారు.

ఎస్‌సిల సంక్షేమం కోసం కృషి : కొడమంచిలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలు పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపట్టారని కృష్ణాజిల్లా వైఎస్ఆర్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని హనుమంతపురంలో మాట్లాడుతూ పేద బడుగు వర్గాలకు వైయస్ జగన్మోహన్‌రెడ్డి అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. వైఎస్ఆర్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా తన నియమకానికి తోడ్పడిన అందరికీ అభిన ందనలు తెలిపారు. ఎస్సీల సంక్షేమం కోసం పాటుపడతానని అన్నారు.

పేర్ని నానిపై వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-అవనిగడ్డ : మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి కృష్ణా జిల్లా అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్యను విమర్శించే అర్హత రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రకు లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అవనిగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు కోలా హరికష్ణ తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ కల్తీ మంత్రి కొల్లు రవీంద్ర చేస్తున్న అక్రమాలకు రెడ్ లైన్ ఎప్పుడో పడిందన్నారు. రెండుసార్లు మంత్రిగా ఉండి చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని, కల్తీ మద్యం తయారీ పరిశ్రమలు పెట్టడమే అభివృద్ధా అని ప్రశ్నించారు. పేర్ని నాని అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని హరికష్ణ సవాల్ విసిరారు.

ఘనంగా కొడాలి నాని పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - గుడివాడ : మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) పుట్టినరోజు వేడుకలను బుధవారం రాజేంద్రనగర్‌లోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్‌ను వైసిపి నాయకులు కట్ చేశారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

స్థానిక బేతవోలులోని శాంతి వృద్ధాశ్రమంలో వద్ధులకు పండ్లు, అన్నదానం, పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, కృష్ణాజిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, నాయకులు పాలేటి చంటి, మండలి హనుమంతరావు, గోళ్ల రామకష్ణ, అల్లం రామ్మోహన్, లోయ రాజేష్, తోట శివాజీ, అద్దేపల్లి పురుషోత్తం, గుదే రవి, రేమల్లి నీలాకాంత్, అడపా పండు, కారే జోసఫ్, జోషి, మాదాసు వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి -నందివాడ :** కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) పుట్టినరోజు వేడుకలను నందివాడ మండలంలోని లక్ష్మీ నరసింహపురం గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయ కులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తొలుత కొడాలి నాని జన్మదినోత్సవ కేక్‌ను వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు కట్ చేసి కార్యకర్తలు అభిమానులకు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి సాయం చేసే నైజం కలిగిన కొడాలి నాని మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని ఆకాంక్షించారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతితో పాటు గుడివాడ నియోజకవర్గం అభివద్ధిలో కొడాలి నాని కీలక పాత్ర పోషించారాని పేర్కొన్నారు. ఎవరైనా కష్టాల్లో ఉండి కొడాలి నాని దగ్గరికి వస్తే పార్టీలతో సంబంధం లేకుండా సాయం చేసే గొప్ప మనసున్న వ్యక్తి నాని అన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని లక్ష్మీదేవి మాజీ సర్పంచ్ రోమేశ్వరరావు, రంగారావు, దాంబాబు, పెద్దిరాజు, నాగూర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి గుడ్లవల్లేరు :** కౌతవరంలోని కేడీసీసీ జిల్లా మాజీ డైరెక్టర్ పడమటి సుజాత, నాంచారయ్య దంపతుల నివాసంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కొడాలి నాని బర్త్ డే కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువత మండల అధ్యక్షుడు గుదే రవి, పార్టీ నాయకులు మద్దాల వెంకటేశ్వరరావు, పడమటి బుద్ధు, చిట్టిబొమ్మ బలరామ్, భాషీ, సలాం, రోశయ్య, సురేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

గుడివాడలో...

నందివాడలో...

పాటలు, పద్యాలతో అలరించిన రామన్న

పాటలు పాడుతున్న రామన్న, స్వర్ణ

విజయవాడ : 'త్రివేణి సంగమం కల్చరల్ అసోసియేషన్' (హైదరాబాద్) వారు బుధవారం రాత్రి స్థానిక గాంధీనగర్ కౌతా పూర్ణానంద కళావేదికపై సినీ సంగీత విభావరి అద్భుతంగా నిర్వహించారు. అసోసియేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ యువ గాయకులు డాక్టర్ రాజా రామన్న- నాటి మేటి సినీ గీతాలతో పాటు ఘంటసాల వారి పద్యాలను కూడా వినసొంపుగా పాడటం విశేషం. మరీ ముఖ్యంగా పద్యాలను ప్రేక్షకులు మరింతగా ఆస్వాదించారు. ఇంకా ఈ కచేరీలో ప్రముఖ గాయకులు డేవిడ్ రాజు, వెంకట్, మాలతీ నాయుడు, శైలజ, డాక్టర్ మంగళంపల్లి స్వర్ణ, రాంబాబు, సుమలత, కె.వి.బి.ఆనంద్ తదితరులు వివిధ చిత్రాల్లోని పాటలు పాడి అలరించారు. పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు హాజరైన ఈ కార్యక్రమంలో డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి తదితరులు అతిథులుగా పాల్గొనగా సీహెచ్ చిట్టిబాబు సమన్వయపరిచారు.

సమాజాన్ని మార్చే అనువర్తిత విజ్ఞానం సైన్స్

- ప్రొఫెసర్ మోహనరావు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కృత్రిమ మేధస్సు, ఇతర నూతన సాంకేతికతలను ఆహ్వానించలేనివాళ్లు నిరక్షరాస్యులుగా మిగిలిపోతారని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ అనుబంధ అకడమిక్ ప్లానింగ్ కమిటీ

చైర్మన్, శాంతిస్వరూప్ భట్నాగర్ పురస్కార గ్రహీత ప్రొఫెసర్ చింతలగిరి మోహనరావు అన్నారు. సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ స్వర్ణోత్సవ సంవత్సర కార్యక్రమంగా పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో బుధవారం ఆధునిక జీవశాస్త్రంలో పురోగతి అంశంపై ఆయన మాట్లాడుతూ సైన్స్ అంటే ఒక వ్యక్తికే పరిమితమైన విజ్ఞానం కాదని, సమాజ రూపురేఖలు సమూలంగా మార్చే అనువర్తిత విజ్ఞానాన్ని యువత పెంపొందించుకోవాలని, శాస్త్రవేత్తలుగా మారి సమాజానికి అవిశ్రాంత సేవలు అందించాలని పిలుపునిచ్చారు. జీవశాస్త్రాల పరిశోధనలు, ఆవిష్కరణలు సమాజానికి కొత్త దిశానిర్దేశం చేస్తున్నాయని తెలిపారు. కేన్సర్ రోగులకు కీమోథెరపీ మంచిది కాదని, నానో టెక్నాలజీ సత్ఫలితాలు ఇస్తోందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహనరావును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేశ్ , డైరెక్టర్ వేమూరి బాబూరావు, కళాశాల డీన్ ఆచార్య రాజేష్ సి జంపాల, డాక్టర్ పిన్నమనేని వైద్య కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ సివి రావు, వక్షశాస్త్ర విభాగాధిపతి పువ్వాడ శ్రీనివాసరావు, అధ్యాపకులు సత్కరించారు.

ఉజ్జీవన్ బ్యాంక్ వృద్ధిలో వేగం

ప్రజాశక్తి -విజయవాడ సిటీ : ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఈ సెప్టెంబర్ త్రైమాసికానికి రూ.122 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. ఇది గత త్రైమాసికంతో పోలిస్తే 18.2 శాతం పెరిగినట్లు బ్యాంక్ ప్రకటించింది. ఏటా 47.6 శాతం వృద్ధితో రూ.7,932 కోట్ల రుణాల విడుదలను నమోదు చేసింది. ఇది ఇప్పటి వరకు అత్యధికం. మొత్తం రుణ పుస్తకం రూ.34,588 కోట్లకు చేరింది. భద్రమైన రుణాల వాటా 47 శాతానికి చేరగా, డిపాజిట్లు రూ.39,211 కోట్లు ఉన్నాయి. నికర వడ్డీ ఆదాయం 7.7 శాతం పెరిగి రూ.922 కోట్లకు చేరింది. జిఎన్పిఎ 2.45 శాతం ఎన్ఎన్పిఎ 0.67 శాతానికి తగ్గాయి. కలెక్షన్ ఎఫిషియెన్సీ 99.5 శాతంగా నమోదై, మైక్రో ఫైనాన్స్ బుక్ స్థిరతను సూచిస్తోంది. ప్రొవిజన్ కవరేజ్ రేషియో 73 శాతంగా ఉంది. బ్యాంక్ కాసా పెంపు, కొత్త ఉత్పత్తుల ప్రారంభం ద్వారా మున్ముందు మరింత కాసా వృద్ధిని ఆశిస్తోంది. క్యాపిటల్ అడిక్వసీ 21.4 శాతం, టియర్ 1 క్యాపిటల్ 19.9 శాతంగా ఉంది. బ్యాంక్ ఆర్థిక సంవత్సరం 26లో రుణాల వద్ధి 20 శాతం ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది. క్రెడిట్ ఖర్చులు 2.3 నుండి 2.4 శాతం మధ్య ఉండేలా బ్యాంకు యోచనలో ఉంది.

కొండ ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్ నిర్మించాలి

- బోయి సత్యబాబు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ: కొండ ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 49వ డివిజన్ ప్రెజర్‌పేట జగ్గుపిళ్ళ రామారావువీధి కొండ ప్రాంతంలోని తంగిరాల వరలక్ష్మి, తంగిరాల బాబు, శ్రీకాకుళం ప్రసాదు, ఎస్కే దుర్గ, లక్ష్మి నివాసాలపై రిటైనింగ్ వాల్ జారి పడింది. విషయం తెలుసుకున్న సిపిఎం బృందం బుధవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించింది. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ.. కొండ ప్రాంతాల్లో చిన్నపాటి వర్షానికే కొండ ప్రాంతాల రిటైనింగ్ వాల్, బండరాళ్లు జారీ పడి ఆస్తి నష్టంతోపాటు ఒక్కోసారి ప్రాణ నష్టం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం సమగ్ర సర్వే నిర్వహించి కొండ రాళ్లు జారిపడే అవకాశం ఉన్న ప్రమాదకర ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్ నిర్మాణాలు చేపట్టి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా చూడాలని తెలిపారు. మూడు నెలల క్రితం 49వ డివిజన్ పెద్దిరాజు వీధిలో రిటైనింగ్ వాల్

కూలిన ఘటనలో ఓ ఇల్లు ధ్వంసమైందని గుర్తు చేశారు. కొండ ప్రాంతాల్లో అభివద్ధి పనులు జరిగే విధంగా నిధులు కేటాయించి రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులతోపాటు పెండింగ్ రిపేర్ పనులు పూర్తి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కొండ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం రూ.100 కోట్ల ప్యాకేజీ విడుదల చేయాలని సిపిఎం తరుపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ పర్యటనలో సిపిఎం నాయకులు జి బాల దుర్గారావు, ప్రసాదు, ఎస్.శ్రీ దుర్గాప్రసాద్, తేజ తదితరులు పాల్గొన్నారు.

పంచారామాలకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-విజయవాడ : పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పంచారామాలకు ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డివిజనల్ మేనేజర్ కృష్ణ చైతన్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక పంచారామాల టూర్ ప్యాకేజీలో భాగంగా అమరలింగేశ్వర స్వామి- అమరావతి, సోమేశ్వర స్వామి- భీమవరం, క్షీరారామలింగేశ్వర స్వామి- పాలకొల్లు, భీమేశ్వర స్వామి- ద్రాక్షారామం, కుమారరామ స్వామి -సామర్లకోట పంచారామ క్షేత్రాలు ఉన్నాయన్నారు. ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న టూరిజం కేంద్ర రిజర్వేషన్ కార్యాలయం నుండి ఈ నెల 27, నవంబర్ 3, 10, 17 తేదీల్లో బస్సులు బయలుదేరతాయన్నారు. పెద్దలకు రూ.2130, పిల్లలు రూ.1760లు ధర ఉంటుందని తెలిపారు. వీటితోపాటు ప్రతి శనివారం విజయవాడ నుండి వాడపల్లి వరకు ప్రత్యేక బస్‌ను పర్యాటక శాఖ నిర్వహిస్తోందన్నారు. ఇతర వివరాలకు 98480 07025, 84990 54422, 1800 425 45454 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

దుర్గమ్మ గాజుల అలంకరణకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : అమ్మవారి ఆలయంలో గురువారం గాజుల అలంకరణ సర్వం సిద్ధం చేశారు . కార్తీక మాసం తొలిరోజు బుధవారం అమ్మవారి ఆలయంలో దాతలు ఇచ్చిన గాజులకుభక్తిశ్రద్ధలతో ఈవో శీనా నాయక్ దంపతులు పూజలు చేశారు. గురువారం శ్రీ అమ్మవారి ఆలయం నందు గాజుల ఉత్సవం, భగినీ హస్త భోజనం (యమ ద్వితియ) గాజుల అలంకరణ ఎంతో వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం

- ఎన్‌జిఓ నేత ఎ.విద్యాసాగర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఉద్యోగుల హక్కుల సాదనే ఏపి ఎన్‌జిఓ సంఘం ప్రధాన లక్ష్యమని, ఉద్యోగ డిమాండ్ల పరిష్కారంలో రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని, డిఎ మంజూరు జివో సవరణ, హెల్త్ కార్డుల అమలు వంటి విషయాలలో సిఎం స్పందన తీరు హర్షణీయమని ఎన్‌జివో నేత ఎ.విద్యాసాగర్ తెలిపారు. ఎపిఎన్‌జిజివో అసోసియేషన్ఎ ఎన్టీఆర్ జిల్లా, క్యాపిటల్ సిటీ ఆఫీస్ బ్యారేర్ సమావేశం బుధవారం గాంధీనగర్‌లోని ఎపి ఎన్‌జివో హోమ్‌లో జరిగింది. ఈ సమావేవంలో విద్యాసాగర్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల్లో ఎన్నడు లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నేతలను పిలిపించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఒక విడత కరువు భత్యం మంజూరు చేసిందని తెలిపారు. దీంతోపాటు 60 రోజుల్లో హెల్త్ కార్డుల సేవలను ఉద్యోగులకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని, ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగా హెల్త్ కార్డులను ఇన్సూరెన్స్ పరిధిలోకి తీసుకురావడానికి సాధ్య సాధ్యాలను పరిశీలిస్తామని

ప్రకటించడం హెల్త్ కార్డుల అమలుపై ఉన్న సమస్యలు పరిష్కారానికి దోహదపడుతాయని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ మాట్లాడుతూ పిఆర్సి కమిటీ, బకాయిల చెల్లింపు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు నాషనల్ ఇంక్రిమెంట్స్ వంటి డిమాండ్లను సాధించేందుకు ఏపీ ఎన్జీవో సంఘం పూర్తి స్థాయిలో ప్రయత్నాలు కొనసాగిస్తుందన్నారు. సమావేశంలో ఏపిఎన్‌జివో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి.ఎస్.ఎన్. రెడ్డి, సహ అధ్యక్షులు వేమూరి ప్రసాద్, కార్యదర్శి పి.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం నేషనల్ అవార్డుకు కృపావతి ఎంపిక

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి పట్టణానికి చెందిన ఎస్‌ఏ ఇంగ్లీష్ ప్రధానోపాధ్యాయిని సిహెచ్.కృపావతికి డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు 2025 లభించింది. కృపావతి ప్రస్తుతం ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం సీతారాంపురం ఎంపీయూపీ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. విద్యారంగంలో ఆమె అందించిన విశేష సేవలు, ప్రతిభ కలిగిన విద్యార్థులకు ప్రోత్సాహాలు, కోవిడ్ సమయంలో అందించిన ఆర్థిక సాయం, సామాజిక సేవాను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. కలాం జయంతి ని పురస్కరించుకుని సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎస్పీఎల్ టీవో) ఆధ్వర్యంలో గుంటూరులోని రెవెన్యూ కల్యాణ మండపంలో ఈ నెల 26 న జరిగే సభలో ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ డిమాండ్ చేశారు. నవంబర్ 20న జరిగే చలో విద్యుత్

సౌదాను విజయవంతం చేయాలని కోరుతూ ఇబ్రహీంపట్నంలో పలు సబ్ స్టేషన్‌ల కాంట్రాక్ట్ కార్మికులను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో విలీనానికి అంగీకరించకపోవడంతో కాంట్రాక్ట్ కార్మికుల్లో తీవ్ర నిరాశ, సంతృప్తి నెలకొందన్నారు. కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న ప్రభుత్వం మరోవైపు విద్యుత్ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించడానికి ఆదానీ ద్వారా స్మార్ట్ మీటర్లను బిగిస్తోందన్నారు. సంస్థ మనుగడను కాపాడుకోవడానికి అందరూ ఐక్యంగా పోరాటానికి సంసిద్ధం కావాలని, ప్రైవేటీకరణ విధానాలను తిప్పి కొట్టాలని కోరారు. నవంబర్ 20న జరిగే చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు కొండలరావు, ఎస్ పాపయ్య, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పి కిషోర్, యస్ జమలయ్య, యం రాంబాబు, జగదీష్, సురేష్ పాల్గొన్నారు.

రొయ్యలు, ఔషధ రంగాలపై ట్రంప్ సుంకాల ప్రభావం

- మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ట్రంప్ విధానాల వలన మన దేశంలో ఆక్వా పరిశ్రమ, వస్త్ర పరిశ్రమ, ఔషధ పరిశ్రమలపై తీవ్రమైన ప్రభావం పడుతుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. పట్టణంలోని టీచర్స్ కో ఆపరేటివ్ సొసైటీ బిల్డింగ్‌లో మంగళవారం రాత్రి యుటిఎఫ్ జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో "ట్రంప్ సుంకాలు- భారతదేశంపై ప్రభావం" అనే అంశంపై యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్టడీ సర్కిల్ నిర్వహించారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో ప్రధాన వక్తగా లక్ష్మణరావు హాజరై మాట్లాడుతూ ట్రంప్ విధానాల వలన పారిశ్రామిక ఉత్పత్తి కుంటుపడుతోందని తెలిపారు. దేశం మొత్తం ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేయబడుతోందన్నారు. తద్వారా ఉద్యోగులు, కార్మికులు, రైతులు అందరి జీవన విధానం దెబ్బతింటుందని తెలిపారు. భారత్‌పై అమెరికా విధిస్తున్న సుంకాల వల్ల ఒక్క రొయ్యల వ్యాపారంలోని రూ.34 వేల కోట్లు నష్టం వాటిల్లిందని తెలిపారు. భారత్ నుండి వెళ్లి అమెరికాలో చదువుకునే వారిపై ఈ ప్రభావం తీవ్రంగా ఉందని, అక్కడున్న భారతీయుల కాళ్లకు, చేతులకు బేడీలు వేసి తిప్పి పంపినా ప్రధాని మోడీలో చలనం లేదని విమర్శించారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యావంతులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ట్రంప్ విధిస్తున్న ఆర్థిక సుంకాలను అర్థం చేసుకొని సామాన్య ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం కృష్ణయ్య, జె సుధానంద్, ఏ.నరసింహారావు, జి ముక్తేశ్వరరావు, పి వెంకటేశ్వర్లు, ఎం రమణ, తదితరులు పాల్గొన్నారు.